17వ వసంతంలోకి

# సూర్య

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

సోమవారం 4 మార్చి 2024 | పేజీలు : 12


## పహాడీ షరీఫ్ దర్గా ఉత్సవాలలో పాల్గొన్న ఎంపీ రంజిత్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్03):మత సామరస్యరానికి ప్రతీక బాబా షర్ఫుద్దీన్ దర్గా ఉత్సవాలు అని చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు.ఆదివారం పహాడీ షరీఫ్ 758వ ఉర్స్ షరీఫ్ ఉత్సవాలలో భాగంగా సందల్ కార్యక్రమంలో పాల్గొని చాదర్, పూలు సమర్పించారు రంజిత్ రెడ్డి. ఈ సందర్భంగా దర్గాకు చెందిన మతవలీలు,ముస్లిం మైనార్టీ సోదరులు, స్థానిక యువకులు రంజిత్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ బిన్ అహ్మద్ సాది, మున్సిపల్ రిప్రజెంటివ్ వైస్ చైర్మన్, ఇక్బాల్ బిన్ ఖలీఫా, కౌన్సిలర్ కొండల్ యాదవ్, దర్గా ఉత్సవ కమిటీ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ శశాంకా...



మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 3)ః పల్స్ పోలియో చుక్కలతో ఎంతో మేలు జరుగుతుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకా అన్నారు. పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని పుప్పాలగూడ ప్రభుత్వ స్కూల్‌లో పోలీయో చుక్కల కార్యక్రమం ఏర్పాటుచేయగా ముఖ్యఅతిధిగా రంగారెడి జిల్లా కలెక్టర్ శశాంక్ వచ్చి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి పోలీయో చుక్కలు వేసి పోలియో వ్యాధి లేని భారత్‌ని నిర్మించుకొవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివాజీ విగ్రహ ఆవిష్కరణ

**- విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజాసింగ్ - తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**



యాలాల్, మేజర్‌న్యూస్ (మార్చి 03)ః మండల పరిధిలోని అగ్గనూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఎమ్మెల్యే రాజాసింగ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభవేదికపై ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు హిందూ ధర్మాన్ని పాటించాలని హిందూ ధర్మం కోసం పోరాడాలని అన్నారు. దేశంలోని అన్ని మసీదులను ఆలయాలుగా మారుస్తామని అన్నారు. అయోధ్య రామ మందిరం తరహాలోనే త్వరలో కోర్టు ఆదేశాలతో మధుర, కాశీలో కూడా ఆలయాలను కట్టి తీరుతామని అన్నారు. గోష్మాల్ ఎమ్మెల్యే చేతుల మీదుగా శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఆవిష్కరించారు. అశేషజనవాహిని తరలిరాగ చత్రపతి శివాజీ జయ జయ జై శ్రీశ్రీరామ్ ధ్వనుల విగ్రహం ఆవిష్కరణ అటాసంగా జరిగింది ప్రస్తుత పరిస్థితిలో దేశం సుఖంగా లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గోషామాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు శివాజీగా మారాలని పిలుపునిచ్చిన,శివాజీ విగ్రహాలు ఏర్పడుతోపాటుఆయన జీవిత చరిత్ర తెలుసుకోవాలని యువతకు సూచించారు భారతదేశంలో ప్రతి ఒక్కరూ గోమాత సేవ చేయాలని యువతకు చూపించారు, స్త్రీలను గౌరవించిన ఆదర్శప్రాయుడు శివాజీ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు, శివాజీ గొప్ప ధీరుడు పరాక్రమవంతుడు అన్నారు,శివాజీమనదేశంలో జన్మించినందుకు ప్రతి ఒక్క హిందూ యువకులు గర్వపడాలన్నారు హిందూ ధర్మంకోసం యువకులు పోరాడాలి గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ అన్నారు. అనంతరం తాండూరు బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ...యువకులు ఛత్రపతి శివాజీ మహారాజ్ ని ఆదర్శంగా తీసుకోవాలి అగ్గనూర్ యువజన సంఘం సభ్యులు శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకొని తాండూర్ నియోజకవర్గంలో లేని విధంగా అగ్గనూర్ గ్రామంలో శివాజీ కోటను తలపించే విధంగా నిర్మించడం అద్భుతంగా ఉంది అన్నారు. ముఖ్యంగా వివేకానంద సభ్యులను అభినందిస్తున్న అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య పాత్ర వహించిన అగ్గనూర్ మాజీ సర్పంచ్ భీమప్ప ను అభినందించారు. యాలాల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా, వివే కానంద యువజన సంఘం సభ్యులు గ్రామస్తులు ప్రజాప్రతిని పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఓటును నోటుకు అమ్ముకోకండి

**అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నత్తి మైసయ్య**



మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చి 03)ః అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును నోటుకు అమ్ముకోవద్దని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నత్తి మైసయ్య అన్నారు. ఈ మేరకు ఆదివారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమం 263 వారాలుగా చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాయడం బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఓటును వజ్రఆయుధంగా అందించారని అన్నారు.అంబేద్కర్ పేదల అభ్యున్నతి కోసం రాజ్యాంగంలో అనేక అధికరణలు రూపొందించారని, ప్రత్యేకించి అంబేద్కర్ కులాలకు, మతాలకు, జాతి, లింగ వివక్షతలకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్యంలో మిగతా 3లో

## పిల్లర్ నిర్మాణంతో ట్రాఫిక్ జామ్





మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 3)ః మణికొండ మున్సి పల్‌లోని అల్కాపుర్ టౌన్షిప్‌లో ప్రశాంత్ నగర్‌లో దేవాదాయ భూముల్లో అక్రమ నిర్మాణాలు మూడు బిల్డింగ్‌లు నిర్మించడమే కాకుండా సుదర్శన్‌రెడ్డి అనే వ్యక్తి నేను గత ప్రభుత్వ మంత్రి పిఎ ని అంటూ 30 ఫీట్ రోడ్‌లో రెండు ఫీట్లు ముందుకు జరగడమే కాకుండా అక్కడ ట్రాన్స్‌ఫామ్ నిర్మించడం కోసం పిల్లర్ కట్టడం జరిగింది. దీన్ని అడ్డుకునే ప్రయత్నం చేసిన ప్రశాంత్ నగర్ నక్షత్ర అపార్ట్‌మెంట్ అధ్యక్షులు బాల్‌రెడ్డి మాట్లాడుతూ మిగతా 2లో

## వికారాబాద్ డీఎస్పీ సిహెచ్.అంజయ్య బదిలీ

**-వికారాబాద్ కొత్త డీఎస్పీగా ఎన్.శ్రీనివాస్ రెడ్డి నియమాకం**

**-వికారాబాద్ డీఎస్పీ సిహెచ్.అంజయ్య 15 రోజుల్లోనే బదిలీ**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి03)ఃవికారాబాద్ డీఎస్పీగా పనిచేస్తున్న సిహెచ్.అంజయ్యను బదిలీ చేస్తూ రాష్ట్ర డిజిపి రవిగుప్తా శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.ఆయన స్థానంలో సైబర్ సెక్యూరిటి బ్యూరోలో డీఎస్పీగా పనిచేస్తున్న ఎన్.శ్రీనివాస్ రెడ్డిని వికారాబాద్ డీఎస్పీగా నియమించారు.ప్రస్తుత డీఎస్పీ సిహెచ్.అంజయ్యను డిజిపి కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఉత్తర్వులు పేర్కోన్నారు.వికారాబాద్ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సిహెచ్.అంజయ్యను 15 రోజుల్లోనే బదిలీ కావడం గమనార్హం.

సూర్య

సోమవారం
4 మార్చి 2024

# కేశంపేటలో అంతరాష్ట్ర బండలాగుడు పోటీలు

**-పెద్దఎత్తున్న ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ ఉత్సవకమిటీ. - ముఖ్య అతథులుగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, సి డబ్ల్యూ సి ప్రత్యేక ఆహ్వానితులు వంశీచందర్ రెడ్డి , కేశంపేట్ మండల జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి**







కేశంపేట్ మేజర్,న్యూస్, (మార్చ్ 3): మండల కేంద్రంలోని ధవళగిరిగుట్టపై వెలసిన శ్రీఅలవేలు మంగ సమేత వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం 2 గంటల నుండి అంతరాష్ట్ర స్థాయి ఒంగోలు జాతి ఎద్దుల చేత బండలాగుడు పోటీలు పోటాపోటీగా జరిగాయి. ఈ పోటీలలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి వచ్చే వృాఎషభ రాజులు బల ప్రదర్శనలో పాల్గొన్నారు. పోటీలకు పెద్దఎత్తున్న ఆలయ ఉత్సవకమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.విజేతలకు అందించే బహుమతుల దాతల వివరాలు.

మొదటి బహుమతి : రూ, 1,00,116/-కాసు శ్రీనివాస్ రెడ్డి ,శతాబ్ది టౌన్ షిప్.రెండవ బహుమతి : రూ,,లు 75,000/-తలసాని సుదర్శన్ రెడ్డి, గండ్ర రమేష్ గౌడ్, కాట్రావత్ రాజు, కాట్రావత్ దేవుజా, మూడావత్ శంకర్.మూడవ బహుమతి : రూ,,లు 51,000/-కాశ యాదయ్యాచారి, అట్లూరి రవికాంత్, ఇరువెంటి నవీన్ కుమార్, రేవతి రాజ్.నాల్గవ బహుమతి : రూ,,లు 35,000/-తలసాని ప్రవీణ్ రెడ్డి, బైకని కుమార్, బైకని పాండు.ఐదవ బహుమతి : రూ,,లు 25,000/-గంజాయి దశరథం, గంజాయి రాంచంద్రయ్య, పోలె పోగు మురళీమోహన్, వులిమామిడి నగేష్, గూడ మహేందర్.ఆరవ బహుమతి : రూ,,లు 21,000/-మంచె అశోక్ యాదవ్ .కన్సోలేషన్ బహుమతి : రూ,,లు 10,000/-గెలుపొందిన మొదటి బహుమతి, డాక్టర్ ఆకిలేష్ రెడ్డి యదిరెడ్డిపల్లె నాగర్ కర్నూల్ జిల్లారెండవ బహుమతి, దొడ్డికాటి తిరుమలేష్ వల్కురు కర్నూల్ జిల్లా.మూడవ బహుమతి, లంకిరెడ్డి నిక్షేత్ రెడ్డి తాడేపల్లి,నాలుగోవ బహుమతి గోసాయి నిథిన్ రాయుడు గద్వాల,బాస్కార్ గౌడ్ దేవబండ గద్వాల జిల్లా.ఐదవ బహుమతి, గోపాలకృాఎష్ణ పెద్దదగ్గడ గద్వాల్ జిల్లా.ఆరవ బహుమతి, వడేమాన్ సుదకర్ రెడ్డి కంచుపాడు గద్వాల జిల్లా. గెలుపొందిన వీరందరికీ ఆలయ ఉత్సాహ కమిటీ సభ్యులు బహుమతులు అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని మాట్లాడుతూ... దేవాలయ భూమి అన్యాక్రాంతం కాకుండా పరిరక్షిస్తామనిహామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులు వంశీ చందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వరప్ప బాలరాజు గౌడ్, సురేష్ రెడ్డి, కేశంపేట్ మాజీ తాజా సర్పంచ్ టి వెంకటరెడ్డి, జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ యాదయ్య యాదవ్ ,మాజీ జెడ్పిటిసి పల్లె నర్సింగ్ రావు ఎన్ఆర్ఐ గోగు వెంకట్ నారాయణ రెడ్డి కేశంపేట్ డిప్యూటీ సర్పంచ్ మల్లేష్ ,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు అనసూయమ్మ, పోలీస్ ఎస్సై లింగం మరియు సిబ్బంది, గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నార్సింగి మున్సిపాలిటీ నుంచి బీజేపీలో చేరిన యువకులు



గండిపేట్, మేజర్న్యూస్ (మార్చి 03) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి శ్రమించాలని జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి అన్నారు. ఆదివారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో బీజేపీ నాయకులు దుద్దాల లక్ష్మీనారాయణ, డాకూరి నవీన్ ఆధ్వర్యంలో ఖానాపూర్ గ్రామానికి చెందిన యువకులు అధిక సంఖ్యలో బీజేపీ పార్టీ రాష్ట్ర చేరికల కమిటీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. చేరిన వారిలో ఖానాపూర్కు చెందిన నడిమింటి రాజేందర్, డాకూరి శివరాజ్, మస్కూరి వెంకటేష్, శంకరి శేఖర్, తలారి నరేష్, గోదా రవి, గూడ మహేందర్గౌడ్, విష్ణువర్ధన్రెడ్డి, డాకూరి గణేష్, మస్కూరి కుమార్, జల్లి శ్రీశైలం, నరేష్, రాజలింగం, తలారి వేణు, మహేందర్, శ్రీధర్తో పాటు 100 మంది యువకులు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్రెడ్డి, నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షులు భిక్షపతి యాదవ్, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు మండే నాగేష్, ప్రభాకర్, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి జైపాల్రెడ్డి, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శులు శివరాజ్, నవీన్, యువమోర్చా అధ్యక్షుడు కావలి సురేందర్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు దుద్దాల మల్లేష్, రామ్మూర్తి, చంద్రమౌళి, బాలరాజ్, చెన్నయ్య, ప్రభాకర్, మాణిక్యం, వాసుచారి తదితరులు పాల్గొన్నారు.

# కాళీ నడుకన శ్రీశైలం బయలుదేరిన శివ స్వాములు

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 3 ) అమంగల్ పట్టణానికి చెందిన పలువురు శివ స్వాములు శ్రీశైలంలోని శ్రీ మల్లికార్జున స్వామి వారి సన్నిధికి పాదయాత్ర ద్వారా బయలుదేరాయి వెళ్లారు. ఆమంగల్ పట్టణంలోని దేవాలయంలో శివ స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడు కట్టుకొని పాదయాత్రగా శ్రీశైలం బయలుదేరుతున్నాట్టు తెలిపారు శివరాత్రి వరకు శ్రీశైలం బయలుదేరి వెళ్ళనున్నట్లు వారి పేర్కొన్నారు శ్రీశైలం బయలుదేరి వెళ్లిన వారిలోగణేష్, అమర్, సాయి, మహేష్, తోట శివ, అంజి, నిఖిల్, వేణు, చింటు, వినోద్, అరవింద్, వికాస్, నందు



# పిల్లర్ నిర్మాణంతో ట్రాఫిక్ జామ్





**మొదటిపేజీ తరువాయి...** కాలనీవాసుల రాకపోకలకు వెళ్లడం ట్రాఫిక్ జామ్ అవడం ఇబ్బందిగా మారిందని వారు సుదర్శన్రెడ్డికి చెప్పడంతో ఒక్కొక ప్లాట్ ఉన్నవారు నన్ను నిలదీస్తారా అని చులకనగా మాట్లాడుతూ కాలనీవాసులను ఆయన కించపరిచారని అన్నారు. మున్సిపల్ అధికారులకు, దేవాదాయ శాఖ అధికారులకు ఎన్ని కంప్లైంట్ లు ఇచ్చినా పట్టించుకొలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నాతాధికారులైన దీనిపై దృష్టి సారించి చర్యలు తీసుకొవాలని కొరుతున్నారు.

# ఘనంగా పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 3 )ఆమనగల్లు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 200304 సంవత్సరం పదో తరగతి చదువుకున్నా పూర్వపు విద్యార్థులు కొన్ని సంవత్సరాల తర్వాత మళ్లీ ఒక చోట కలుసుకున్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పేరుతో ఆదివారం ఆమనగల్లు పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకట నరసింహ గార్డెన్ లో అప్పటి మధురానుభూతులు తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ వారు చదువుకున్నా ఉపాధ్యాయులను గుర్తు చేసుకున్నారు. మిత్రులందరూ కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ దుడ్డు కృాఎష్ణ, చెన్నకేశవులు, రమేష్, ఎర్రవోలు శ్రీను, న్యాయవాదులు కొప్పు కృాఎష్ణ, ఎర్రవోలు శేఖర్, నరసింహ, నాగులు వెంకటేష్, రంజిత్, అల్లాజి, తదితరులు పాల్గొన్నారు.

# పోలియో నిర్మూలనకు అందరూ భాగస్వాములు కావాలి : ఎంపీపీ కృపేష్



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (మార్చి 03): పోలియో మహమ్మారి నిర్మూలనకు అందరూ భాగస్వాములు కావాలని ఎంపీపీ క్రుపేష్ పేర్కొన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో పల్స్ పోలియో సందర్భంగా ఎంపీపీ క్రుపేష్ పోచారం, ఉప్పరిగూడ గ్రామాలలో పర్యటించి చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో చుక్కల పై తల్లిదండ్రులకు అవగాహన లేకపోవడం వలన ఎంతో మంది చిన్నారులు అంగవైకల్యం బారిన పడుతున్నారని అన్నారు. పోలియో వ్యాధి నిర్మూలనకు అప్పుడే వుట్టిన చిన్నారుల నుండి ఐదు సంవత్సరాల పిల్లల వరకు తప్పక పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఇంద్రసేనారెడ్డి, ఉపసర్పంచ్ నరసింహారెడ్డి , ఏఎన్ఎం తిరుమలమ్మ, ఆశ వర్కర్, తదితరులు పాల్గొన్నారు.

# అన్నమో.. రామచంద్రా...

- శుభ కార్యాలలో ఆహారం పడేస్తున్న వైనం
- శుభ, అశుభ కార్యాల్లో ఎక్కడ చూసినా ఇదే ధోరణి
- ఆహార వృథాను అరికట్టి అన్నార్తులని ఆదుకుందాం



మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 3) : మీరు ఈ మధ్య ఎవరి పెళ్లికైనా వెళ్లారా..? భోజనం రుచి ఎలా ఉంది..? వడ్డించుకున్నదంతా తిన్నారా..? ఏమైనా వది లేశారా..? ఒకవేళ వదిలేస్తే అలా పడేయడం సరికాదని మీకు అనిపించలేదా...! తినే తిండిని వృథా చేయడం తప్పని మనసుకి తోచలేదా..? మీరే కాదండోయ్..! దాదాపుగా అందరూ ఇదే తప్పు చేస్తున్నారు. పిడికెడు మెతుకుల కోసం అంగలార్చే అభాగ్యులు ఓ వైపు అన్నమో రామచంద్రా అంటుంటే ఆ మెతుకుల్ని యధేశ్చగా పారబోస్తున్న నిర్లక్ష్యపు మనుషులు ఇంకో వైపు కనిపిస్తున్నారు. ఆరుగాలం శ్రమిస్తూ అన్నదాత పండించే తిండి గింజల్ని కుప్ప తొట్టెల్లోకి చేర్చడం ఎంతటి దయనీయం చెప్పండి.? పొట్టకు పట్టేంత కాకుండా అమితంగా ఆహారాన్ని వడ్డించుకుని చివరికి దాన్ని తినలేక పారేస్తున్న వారు కోకొల్లలు. ఎక్కడ చూసినా ఇదే పరిస్తితి. దీని ఫలితంగా విపరీతమైన ఆహార వృథా జరుగుతోంది. దీన్ని అరికడితే కొన్ని కోట్ల మంది అన్నార్తులకు ఆహారాన్ని అందించొచ్చు.

**పెళ్లిళ్లలో 70 శాతం...:**

ఆహారం ఎక్కువగా వృథా అయ్యేది వివాహాల్లోనే అనడంలో సందేహం లేదు. ఎక్కడ చూసినా సగటున 70 శాతం ఆహారాన్ని పారబోస్తున్నట్లు క్యాటరింగ్ నిర్వాహకుల అంచనా. కొన్ని సందర్భాల్లో ఒకే రోజు ఎక్కువ పెళ్లిళ్లు జరుగుతుండటంతో అతిథుల సంఖ్య తగ్గడం, వచ్చిన వారు కూడా తినకుండా వెళ్లిపోవడం వల్ల ఆహారం మిగిలిపోతుంది. మాంసాహారంతో పాటు శాఖాహారం కూడా వడ్డించే చోట అధికంగా వృథా అవుతుంది. కాగా వినియోగించని ఆహారాన్ని ఇతరులకు ఇచ్చే సంస్కృతి 25 శాతంలోపే ఉంటోంది. మిగిలిన వారు ఆ ఆహారాన్ని నేలపాలు చేస్తున్నారు. సాధారణంగా వృథా అనేది ఆయా కార్యక్రమాలు ముగిసినా తర్వాత వెలుగుచూస్తుంది. అప్పటికప్పుడు దీన్ని తరలించేందుకు సరైన వ్యవస్థ.. నిల్వ ఉంచే పరిస్థితి లేకపోవడంతో చెత్తకుప్పలకు తరలిస్తున్నారు.

**వృథాకు ఇదీ కారణం...:**

మారుతున్న జీవనశైలి, ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడటం ప్రధాన కారణాలుగా చెప్పొచ్చు. డబ్బు ఉంది కదా అని అనేక మంది వివాహాలు, ఇతర వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రధానంగా విందుల కోసమే





భారీగా ఖర్చు చేస్తుంటారు. తమ హెరీదాను చాటుకునేందుకు పదుల కొద్దీ పదార్థాలను ఉంచుతున్నారు. వేడుకలకు అతిథుల్ని ఎక్కువగా ఆహ్వానిస్తుండగా వారు తింటున్నది కొంతైతే వడ్డించుకున్న దాంట్లో పడేస్తున్నదే ఎక్కువగా ఉంటోంది. అతిథుల సంఖ్య సరిగ్గా అంచనా వేయలేకపోవడం మరో కారణం. ఆతిథ్య రంగం విస్తరించడమూ మరో కారణంగా కనిపిస్తోంది.

**విదేశాల్లో ఇలా...:**

జర్మనీలోని హెరీటళ్లు, రెస్టారెంట్లలో ఆహారాన్ని వదిలేస్తే ఒకటి నుంచి రెండు యూరోలు జరిమానా విధిస్తున్నారు. 'తిను లేదా చెల్లించు' పథకాన్ని ఇక్కడ అమలు చేస్తున్నారు. అలాగే సిట్జర్లాండ్లో ప్లేట్లో ఆహారం వదిలేస్తే జరిమానా విధించే పద్ధతిని ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. ఫ్రాన్స్ ఇటీవల ఓ చట్టాన్ని తెచ్చింది. ఆహారం చెడిపోవడానికి ముందే ఆహారం చెడిపోయే పరిస్థితికి వస్తే



వినియోగించాలి. ముందుగానే ధార్మిక సంస్థలకు వితరణ ఇవ్వాలి.

**ఇలా అరికట్టొచ్చు...:**

ఇంట్లో భోజనం చేసినా, హెరీంటల్కు వెళ్లినా, వివాహాది శుభకార్యాల్లో అయినా ముందు తినగలిగినంతే వడ్డించుకోవాలి. తొలుత వడ్డించుకున్నది పూర్తిగా తిన్న తర్వాత మనం ఎంత మేర తినగలమో ఓ అంచనాకు రాగలం. అప్పుడు మళ్లీ సరిపడ వడ్డించుకోవాలి. వేడుకలు నిర్వహించేటప్పుడు నిర్వాహకులు అతిథుల సంఖ్య విషయంలో పక్కాగా అంచనా వేసుకోవాలి. ఆ మేరకే సిద్ధం చేసుకోవాలి. అవసరమైతే మళ్లీ వండేందుకు ప్రణాళిక వేసుకోవాలి. ముఖ్యంగా తినగలిగే స్థాయిలోనే వంటకాల సంఖ్యను కుదించుకోవాలి. అప్పటికీ మిగిలిపోతే అలా మిగిలిన ఆహారాన్ని అన్నార్తులకు అందించే స్వచ్ఛంద సంస్థలకు అందజేయాలి.

# ఓటును నోటుకు అమ్ముకోకండి

## అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నత్తి మైసయ్య

*మొదటిపేజీ తరువాయి...*

ఓటు వేసే హక్కును కల్పించి, దానిని సద్వినియోగం చేసుకొనే విధంగా రాజ్యాంగ రూపాకల్పన చేసారని అంతే కాకుకాండా బడుగు బలహీన వర్గాల ప్రజాప్రతినిధులను చట్టసభలకు పంపినప్పుడు మాత్రమే అంబేద్కర్ చేకూర్చిన ఓటుకు సార్థకత చేకూరుతుందని అన్నారు.నిరుపేద ప్రజలకు నోటును ఆశ చూపి ఓటును కొనుగోలు చేసే ప్రయత్నాలు చేస్తున్నారని వాటిని తిప్పి కొట్టి నీతివంతమైన నాయకున్ని ఎన్నుకోవాలని ప్రజలకు హితువు పలికాడు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్క ఓటరును చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత అంబేద్కర్ ఆశయ సాధన సంఘం నాయకుల పైన,కార్యకర్తల పైన ఎంతైన ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంబేద్కర్ ఆశయ సాధన సంఘం నాయకులు తెలంగాణ బహుజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇటికాల రవీందర్, రాపోలు శ్రీరాములు, నత్తి



విజయ్, కామగల్ల బాబు, ఆటోయూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కిషోర్ కొమ్ము నరేష్, యేసు రాజు, అంజయ్య, ప్రభాకర్, సవరపు బయన్న తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ మీన్స్ - కం - మెరిట్ స్కాలర్షిప్

# ఆన్సర్ 'కీ' విడుదల

- జిల్లా విద్యా శాఖ అధికారిణి ఐ. విజయ కుమారి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 03)ః విద్యా సంవత్సరం 2023-2024 కు గాను 2023 డిసెంబర్ 10న నిర్వహించిన నేషనల్ మీన్స్ - కం - మెరిట్ స్కాలర్షిప్ స్కీమ్ స్కాలర్షిప్ అర్హత పరీక్ష తుది జవాబుల కీ ని ఆఫీస్ వెబ్ సైట్లో పొందుపర్చినట్టు మేడ్చల్ జిల్లా డి.ఈ.వో విజయ కుమారి తెలిపారు. ఈ కీ ని సరి చూసుకొని ఏవైనా అభ్యంతరాలున్నా వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. ఆ తర్వాత ఏలాంటి అభ్యంతరాలు స్వీకరించమని ఆమె వెల్లడించారు.

# ఈ నెల 7,14, 21, 28లలో మల్కాజిగిరి ఏరియా ఆసుపత్రిలో సదరం క్యాంపులు

**జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సాంబ శివ రావు**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 03)ః మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో దివ్యాంగులకు ఈ నెల 7, 21 తేదీలలో చెవిటి, 14, 28 అంధులకు తేదీలలో మానసిక సమస్యలతో బాధపడుతున్న వారికి మేడ్చల్ జిల్లాలోని, మల్కాజిగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో సదరం క్యాంపుల ను నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీ ణాభివృద్ధి అధికారి సాంబ శివ రావు తెలిపారు.ఓ ప్రకటనలో ఆయన వివరాలు వెల్లడిస్తూ, జిల్లాలోని దివ్యాంగులు తమ సమీపంలోనిమీసేవ కేంద్రాలలో ప్రతిరోజు ఉదయం 9.30 గంటల నుంచి స్లాట్స్ అందుబాటులో ఉంటాయన్నారు. అభ్యర్థులు ఆధార్ కార్డ్, పోటో, స్లాట్ బుక్ చేసుకున్న రశీదు, మెడికల్ రిపోర్ట్స్ తో నిర్ణయించిన తేదీలలో మల్కాజిగిరిలోని ప్రభుత్వ ఏరియా ఆ సుపత్రిలో నిర్వహిస్తున్న సదరం క్యాంపుకు హజర్ కావాలని ఆయన సూచించారు.

# ఎమ్మెల్యేను కలిసిన మైల్వార్ గ్రామస్థులు



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

బషిరాబాద్, మేజర్న్యూస్ (మార్చి 03)ః తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని మైల్వార్ గ్రామస్తులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మైల్వార్ గ్రామానికి మీసేవతో పాటు శాశ్వత ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సీఎస్పీ నిర్వాహకుడు శ్రీకాంత్ కోరారు. ఈ కార్యక్రమంలో నవాంధ్గి పిఏసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, బషీరాబాద్ మండలం యూత్ జనరల్ సెక్రెటరీ శ్రీహరి, నాయకులు దానం సాయిలు, నాగేష్, మున్నూరు వినోద్, విజయ్, యశ్వంత్, సదానందం తదితరులు ఉన్నారు.

# బొంపల్లిలో పోలీయే కేంద్రాన్ని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు



దోమ, మేజర్న్యూస్ (మార్చి 03)ః 5 సం లోపు పిల్లలు ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు వేయాలని, ఇంటి ఇంటికి తిరిగి మన గ్రామములో ఉన్న 195 మంది చిన్నారులకు 100%కంప్లీట్ చేయాలని కాంగ్రెస్ నాయకులు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో బోయిని చంద్రశేఖర్, గుడిసె రాము,బషీర్, బాల్రాజు,భాస్కర్, ప్రభాకర్, నర్సింలు,శ్రీను, పి ఏచ్ యం రాజమని,ఏ ఎన్ యం అంజమ్మ,ఆశా వర్కర్ పద్మమ్మ పాలుగోన్నారు.

# కొందుర్గు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల కృషి





కొందుర్గు, మేజర్ న్యూస్ ( మార్చి 3) : కొందుర్గు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు కృషి చేస్తామని అన్నారు. ఆదివారం కొందుర్గు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 2004-2005 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులందరు కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సమ్మేళన కార్యక్రమానికి పూర్వ విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు విద్యా బుద్దులు నేర్పిన ఉపాధ్యాయుల బృందం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు అంచెలంచెలుగా అన్ని రంగాలలో ఎదగడం చాలా గొప్పగా, సంతోషంగా ఉందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదవుతున్న విద్యార్థుల అభివృద్ధి కోసం డైనింగ్ హాల్, మైక్, బోర్డ్స్ అందజేస్తామని తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థికి కె .కృష్ణ రూ. 10వేలు అందజేశారు. కీర్తి శేషులు ఉపాధ్యాయుడు పి వెంకటయ్య, అమర వీరుడు చెంద్రశేఖర్, విద్యార్థులు బి.పాండు,కృష్ణవేణి, మంజుల,లను స్మరించుకుంటూ సంతాపం తెలియజేస్తూ పూర్వ విద్యార్థులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటయ్య, బాస్కరాచార్య, పాండయ్య, జేయమ్మ, నర్సింహరావు, రాజు, జనార్ధన్‌రెడ్డి, ఎజెజ్, కిరణకుమారి, సదానందరెడ్డి, సయ్యద్ మహమ్మద్ రామ్‌కళ్యాణ్, పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గోన్నారు.

# వైభవంగా పాఠశాల వార్షికోత్సవం



కందుకూరు, మేజర్ న్యూస్ (మార్చి 03): ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమం జై గణేష్ యూత్ ఆధ్వర్యంలోగ్రామ పెద్దల సహకారంతో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ మనోహర్, సిఐ మక్బుల్ జానీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తారని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పి నాణ్యమైన విద్య మీ పిల్లలు అందే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు రేపల్లి రాజు శర్మ, ఎంపీటీసీ సభ్యులు తాండ్ర ఇందిర దేవేందర్, మాజీ సర్పంచ్ పొలమోని బాలమణి అశోక్ ముదిరాజ్,మాజీ ఉప సర్పంచ్ మంగాదేవి బాల్ రాజ్ లు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను అభినందించారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను, గ్రామస్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు,గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు,యువకులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు ఆయువు





కందుకూరు, మేజర్ న్యూస్ (మార్చి 03): చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలీయో చుక్కలు ఆయువు పట్టు అని మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు బుక్క ప్రశాంతి పాండురంగారెడ్డి అన్నారు.ఆదివారం పల్స్ పోలియో పురస్కరించుకుని కందుకూరు మండలంలోని పులిమామిడి గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని మహిళ అధ్యక్యురాలు ప్రశాంతి ప్రారంభించారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ... 05 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయిద్దాం?పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం?పోలియో ని అంతం చేయడం కోసం మనం అంత కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బానూరి నరేందర్ రెడ్డి, పాపగళ్ల రవీందర్, రేవెళ్ల ప్రభుదాస్, బుక్క మహేందర్ రెడ్డి, రెవెళ్ల శంకర్,అంగన్వాడీ టీచర్, ఆశ వర్కర్ల్ , గ్రామస్తులు పాల్గొన్నారు.★★

కందుకూరు ప్రాథమిక ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మండలంలో 4,136 చిన్నారులకుగాను 3243 మంది చిన్నారులకు 3,243, ప్రాంగణంలో 463,మొబైల్ టీ ల ద్వారా 268 చిన్నారులకు చుక్కలు వేశారు. మొత్తం 3874 మందికి పొలియో చుక్కలు వేసారు. కార్యక్రమంలో డాక్టర్ రాధిక,డాక్టర్. పద్మావతి, సీహెచ్ఓ రవీందర్, సిపిఎంఓ కె.సుదర్శన్, ఆశాలు చంద్రకళ, యాదమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయిద్దాం

**-పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం -బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు**



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 03): ఐదు సంవత్సరాలలోపు పిల్లల కు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని పోలియోను అంతం చేద్దామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ 26వ డివిజన్ తిరుమల నగర్ పరిధిలో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... అప్పుడే పుట్టిన చిన్నారులు ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు పోలియో చుక్కలను వేయించి పోలియో రైతు సమాజాన్ని నిర్మిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు వినోద్ నాయక్ తో పాటు పలువురు నాయకులు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది చిన్నారుల తల్లిదండ్రులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన కౌన్సిలర్ జీ.శివారెడ్డి




గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 03) : చిన్నారుల భవిష్యత్తుకు రెండు చుక్కల పోలియో చుక్కలు ఎంతో ఉపయుక్తమని నార్సింగి మున్సిపల్ కౌన్సిలర్ జీ.శివారెడ్డి అన్నారు. ఆది వారం నార్సింగి మున్సి పాలిటీ కోకాపేట్ 5 వ వార్డులో పోలియో చుక్కల కార్యక్రమాన్ని కౌన్సిలర్ పాల్గొని ప్రారం భించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. చిన్నారులు పోలియో భారీన పడకుండా ఈ చుక్కలను వేసు కోవా లని సూచించారు. ఈ కార్య క్రమలో ఆశాటీచర్ మీనా, విశ్వనాథ్ పాల్గొన్నారు.

# కష్టాల్లో ఉన్న సినీ కార్మికుడికి సహచరుల ఆర్థిక తోడ్పాటు

**నర్సప్పగూడకు చెందిన తెలుగు సినీ పరిశ్రమ కార్మికుడు జంగిలి యాదయ్య ఆపరేషన్‌కు లక్షా 48వేల రూపాయల ఆర్థిక సహకారంతో ఐక్యతను చాటుకున్న వైనం**





నందిగామ, మేజర్‌న్యూస్ (మార్చి 03): నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామానికి చెందిన తెలుగు సినీపరిశ్రమ కార్మికుడు జంగిలి యాదయ్య సినీ షూటింగ్ నిమిత్తం విదేశాలకు వెళ్ళడంతో గొంతులో ఇన్‌ఫెక్షన్ అయి ఆపరేషన్ జరిగింది. దీంతో యాదయ్య కష్టాల్లో ఉన్నట్లు తెలుసుకున్న సహచర సినీ కార్మికులు, ఆర్ట్ , డైరెక్షన్, అసోసియేషన్ సభ్యులు అండగా తామున్నామని భరోసానిచ్చి వారు స్వచ్ఛందంగా సమకూర్చిన ఒక లక్షా 48వేల రూపాయలను ఆదివారం యాదయ్యకు అందజేశారు. అంతకుముందు యాదయ్యను పరామర్శించి ఆరోగ్యపరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ తనకు ఆపరేషన్ జరిగి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నట్లు తెలుసుకొని సహాయసహకారాలు అందించిన తోటి తెలుగు సినీ పరిశ్రమ కార్మికులు ఆర్ట్ డైరెక్టర్, అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి, అసోసియేషన్ సభ్యులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. అదే విధంగా తనకు అన్నివిధాలుగా అండగా ఉంటున్న కృష్ణ మాయ,మురళి, గాంధీ , అమలాపురం శ్రీనులకు మా కుటుంబం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో తెలుగు సినీ పరిశ్రమ కార్మికులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పిల్లలకు చదువుతోపాటు ఆటలు ముఖ్యం

- ఒక గంట చదివిస్తే ఒక గంట జనరల్ కబుర్లు చెప్పండి
- తల్లి తండ్రి గురువుల ప్రాముఖ్యతతో పాటు క్రమశిక్షణ అందించండి
- అలాంటప్పుడే నైపుణ్యం కలిగిన విద్య అందుతుంది
- బచ్పన్ ప్లే స్కూల్ వార్షికోత్సవంలో ప్రొఫెసర్ ఎమ్.ఎల్. సాయికుమార్



ప్రోపెసర్ ఎమ్.ఎల్ .సాయికుమార్‌ను సన్మానిస్తున్న పాఠశాల యాజమాన్యం.

వికారాబాద్,మేజర్‌న్యూస్( మార్చి 03): పిల్లలకు ఆటలు జనరల్ విషయాలపై అవగాహన కలిగిస్తూ చదువు అందిస్తే నైపుణ్యం మైన విద్యను నేర్చుకుంటారని ప్రొఫెసర్ ఎమ్.ఎల్ .సాయికుమార్ తెలిపారు. శనివారం సాయంత్రం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని బచ్పన్ ప్లే స్కూల్ పాఠశాల డైరెక్టర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన యాన్యువల్ డే సెలబ్రేషన్ కార్యక్రమానికి ప్రొఫెసర్ ఎం.ఎల్ సాయి కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పిల్లలకు ఒక గంట చదివిస్తే ఒక గంట ఆటల కోసం సమయం ఇవ్వండి ఒక గంట కబుర్లు చెబుతూ గడపాలని సూచించారు. ఇతర విషయాలు పక్కన పెట్టి కేవలం చదువుపై మాత్రమే దృష్టి పెడితే ఒత్తిడికి గురవుతారని దీంతో వారి మానసిక వికాసం పై దెబ్బ పడుతుందని హెచ్చరించారు. ఉద్యోగాలు ఎన్ని ఉన్నా పరీక్షలలో ఆన్సర్ చేయలేకపోవడానికి నైపుణ్యం లేకపోవడమే కారణమని అన్నారు. ఒత్తిడి లేని విద్యను అందించడంతో



పాటు క్రమశిక్షణ అందించడం ముఖ్యమన్నారు. తల్లి తండ్రి గురువుల ప్రాముఖ్యత తెలియజేసి వారిపై గౌరవం పెంపొందించాలన్నారు. కుటుంబ పోషణ పిల్లల భవిష్యత్తుపై తండ్రి పడే ఆరాటం వేల కట్టలేనిది అన్నారు. ఆంక్షల క్రమశిక్షణతో పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దడానికి కుటుంబ పెద్దగా తండ్రి ఆరాటపడుతాడు అని అన్నారు. నైపుణ్యత కూడిన విద్య అందించి మెరుగైన సమాజాన్ని తయారు చేయడంలో తల్లి గురువుల పాత్ర ముఖ్యమైనదని గుర్తు చేశారు. జిల్లా విద్యాధికారిని రేణుకాదేవి పాల్గొని వారి సందేశాన్ని అందించారు. అంతకుముందు పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్వేతాపాటిల్, వైస్ ప్రిన్సిపాల్ మంజుల ఉపాధ్యాయురాలు స్వప్న, మౌనిక విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



డీఈఓ రేణుకాదేవితో పాఠశాల ఉపాధ్యాయులు.

# గిరిజన తండాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

కాంగ్రెస్ పార్టీ గిరిజన జిల్లా నాయకులు రవీందర్ నాయక్



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 03)ః గిరిజన తండాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ గిరిజన జిల్లా నాయకులు రవీందర్ నాయక్ అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల పరిధిలోని పటేల్ చెరువు తండా గ్రామపంచాయతీలో ఐదు లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీందర్ నాయక్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గిరిజన తండాల అభివృద్ధి చెందడం తధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్ర భూపాల్ రావు, ముజాహిద్ పూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షర్ఫుధిన్, ఫీల్డ్ అసిస్టెంట్ ఆనంతయ్య, స్థానిక నాయకులు తులసిరం నాయక్, బలరాం నాయక్, మాణిక్య, లక్ష్మణ్, ధర్మయా నాయక్, భాబ్యా, సీతారాం, రెడ్యా, లక్ష్మణ్, రవిందర్, రమేశ్, రహుల్, రాజు, రమేష్, వంశీ, సునీల్, సంజు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు.

# ఎన్ఎస్ఎస్ విద్యార్థుల జీవితాలను ఉన్నత లక్ష్యాలకు తీసుకువెళ్ళటానికి తోడ్పాటును అందిస్తుంది

- యూత్ ఆఫీసర్ సైదా రామావత్



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 03):ఎన్ఎస్ఎస్ విద్యార్థుల జీవితాలను ఉన్నత లక్ష్యాలకు తీసుకువెళ్ళటానికి తోడ్పాటును అందిస్తుందని యూత్ ఆఫీసర్‌సైదా రామావత్ అన్నారు.అనురాగ్ యూనివర్సిటీ యాన్ఎస్ఎస్ యూనిట్ -1, యూనిట్ -4 దత్తత గ్రామాలు అయినా ఔషపూర్ ఎదులాబాధ్ లో గత ఏడు రోజులుగా నిర్వహిస్తున్న సమ్మర్ స్పెషల్ క్యాంప్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సైదా రామావత్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థుల జీవితాలను ఉన్నత లక్ష్యాలకు తీసుకు వెళ్ళటానికి తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. ఎన్ఎస్ఎస్ సెల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. సి. మల్లేషా మాట్లాడుతూ క్యాంప్‌కి ముందు క్యాంపు తర్వాత విద్యార్థుల దయనందిన జీవితాలలో వినూత్న మార్పులకు వేదికగా నిలుస్తుంది అని తెలిపారు జీవితాలలో వినూత్న మార్పులకు వేదికగా నిలుస్తుంది అని తెలిపారు. డాక్టర్ అనుపమ ప్రిన్సిపల్ అనురాగ్ ఇంజనీరింగ్ కాలేజ్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సమస్యల పరిష్కారంలో ముందుండాలని తెలిపారు. డాక్టర్ మహిపతి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్‌లో పాల్గొనడం ద్వారా క్రమశిక్షణ మరియు సమయపాలన అలవాటు చేసుకోవచ్చు అని తెలిపారు. డీన్ అగ్రికల్చర్ డాక్టర్ పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ప్రాముఖ్యతను వివరిస్తూ క్రెడిట్ కోర్సును ప్రారంభిస్తామని తెలిపారు. హెచ్ఓడి డాక్టర్ విష్ణు వందన మాట్లాడుతూ జీవితంలో ఎన్ఎస్ఎస్ ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్ లీడర్షిప్ లక్ష్యాలను మెరుగుపరుచుకోవచ్చు అని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి నవీన్ మిస్టర్ జి కిరణ్ కుమార్ గత ఏడు రోజులుగా నిర్వహించిన క్యాంపు నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లను, అధికారులు అభినందించారు.

# పోలియో మహమ్మారిని తరిమికొడదాం

- కొత్తపల్లి మాజీ సర్పంచ్ గొడ్డలి మల్లయ్య



కోటపల్లిలో పోలియో చుక్కలు వేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు.

కోట్‌పల్లి,మేజర్‌న్యూస్(మార్చి03):ఐదు సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసి పోలియో మహమ్మరిని తరిమి కొట్టాలని కొత్తపల్లి మాజీ సర్పంచ్ గొడ్డలి మల్లయ్య అన్నారు. ఆదివారం పోలియో కార్యక్రమంలో భాగంగా ఆయన చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు వేసి పోలియో మహమ్మమారిని తరిమికొట్టాలని సూచించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యాలయంలో, బస్టాండుల వద్ద చిన్నారులకు చేశారు.

# ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటాం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకుడు కుమ్మరి స్వామి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 03)ః ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకుడు కుమ్మరి స్వామి అన్నారు. ఆదివారం మదర్ ఇండియా అనాధాశ్రమంకు 11వేల రూపాయల విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కష్టకాలంలో ఉన్నవారికి తోచిన ఆర్థిక సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. ప్రతి ఒక్కరిలో కూడా సేవా భావాలు కలిగి ఉండాలని పేర్కొన్నారు.

# గురుకుల ఉపాధ్యాయులుగా ఉద్యోగం సాధించిన వారికి సన్మానం



గురుకుల ఉద్యోగం సాధించిన వారిని సన్మానిస్తున్న గ్రామస్తులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 03)ః కుల్కచర్ల మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన రమాదేవి, శంకర్, శ్రీనివాస్ లు ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడాలనే లక్ష్యంతో చదివి గురుకుల ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఆదివారం వారిని గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలోని ఉన్న యువత వారిని ఆదర్శంగా తీసుకొని చదవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చిన్నయ్య, శివయ్య, రాములు, ధనంజయ్, భూపాల్, నరసింహ వెంకటయ్య, యాదయ్య, ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన కౌన్సిలర్



కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 3): కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్ 3వ వార్డులో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో 5 సంవత్సరాల్లోపు చిన్నారులకు మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్ పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పోలియో చుక్కలు పిల్లల నిండు జీవితానికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాధా, అంగన్‌వాడీ టీచర్‌లు శారద, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలి



-పిల్లల ఆరోగ్యం దేశ భవిష్యత్తుకు భవితవ్యం
-నేటి ఆరోగ్యమే రేపటి సౌభాగ్యం
-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్

చేవెళ్ళ, మేజర్‌న్యూస్(మార్చి 3) ః ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కల మందు వేయించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్ అన్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్, మండల పరిధిలోని ఆలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పోలియో బూత్‌లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పరిశీలించి చిన్నారులకు చుక్కల మందు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారులకు పోలియో చుక్కలు భవిష్యత్ తరానికి దేహదారుద్యంకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పిల్లల ఆరోగ్యం దేశ భవిష్యత్తుకు భవితవ్యమని, నేటి బాలలే రేపటి పౌరులన్నారు. నేటి ఆరోగ్యమే రేపటి సౌభాగ్యం అనే విధంగా ఆరోగ్యశాఖ పని చేస్తుందన్నారు. 4,5 తేదీలలో ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కల మందు వేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో మొత్తం 24వేల828మంది పిల్లలు ఉన్నారని, 225 పోలియో బూత్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలియో చుక్కలు వేసేందుకు 904మంది కార్యకర్తలను నియమించడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా ఇమినైజేషన్, చైల్డ్ హెల్త్ అధికారి స్వర్ణలత చేవెళ్ల డివిజన్‌లోని 6



ప్రాథమిక కేంద్రాల వైద్యాధికారులు, మిడిల్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ వైద్యులు, సూపర్‌వైజర్స్, ఏఎన్‌ఎంలతో గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరీక్షలపై, టీకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.వేసవిలో సక్రమించే వ్యాధులపై ప్రాథమిక చికిత్స శిబిరం నిర్వహించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉపవైద్యాధికారి దామోదర్, సీహెచ్‌వో గోపాల్‌రెడ్డి, సంతోష్ తదితరులు ఉన్నారు.

# పోలియోరహిత సమాజ స్థాపనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## – డిసిసి అదికార ప్రతినిధి, ఎంపిటిసి ఫోరమ్ జిల్లా గౌరవ అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 03): కడ్తాల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ అంగన్వాడి కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన పల్స్‌పోలియో కార్యక్రమానికి స్థానిక నాయకులతో కలిసి ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా గౌరవాధ్యక్షులు, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువు మొదలు 5యేండ్లలోపు చిన్నారులందరికి విధిగా రెండు పోలియో చుక్కలు వేయించి అంగవైకల్య నిర్మూళనకు కృషిచేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పోలియోరహిత సమాజ స్థాపనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆశా వర్కర్లు ,అంగన్‌వాడీ కార్యకర్తలు వారి పరిధిలోని చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని కోరారు. 5 సంవత్సరాల లోపు పిల్లలకు వ్యాక్సిన్‌ను వేయించడంతో పాటు తదుపరి రెండు రోజులు కూడ మిగిలిన పిల్లలకు ఇంటింటికీ వెళ్ళి వ్యాక్సిన్ వేయాలని అన్నారు. చిన్నారులు పోలియో బారిన పడకుండా ఉండాలంటే తల్లిదండ్రులు చిన్నారులకు విధిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ విషయంలో అశ్రద్ధ చేస్తే భవిష్యత్‌లో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. పుట్టిన బిడ్డలకు 5సంవత్సరాలు వచ్చే వరకు పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియోను శాశ్వతంగా తరిమి కొట్టవచ్చునన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలో అమలు చేయడానికి ప్రభుత్వ యంత్రాంగం విస్తృతమైన ఏర్పాట్లు చేసిందన్నారు. ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక ఆరోగ్య సంక్షేమ పథకాలు చేపట్టబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్, గ్రామ పంచాయితీ కార్యదర్శి రాఘవేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యా నాయక్, సేవాదళ్ లక్ష్మయ్య, సీనియర్ నాయకులు జాంగీర్ అలి, క్యామ రాజేష్, గండికోట మహేందర్, మోతిలాల్, అంగన్వాడీ కార్యకర్తలు భాగ్యలక్ష్మి, సబితా, యాదమ్మ, పుష్పవతి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లన్న స్వామి కళ్యాణోత్సవం..





మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 3)ః మణికొండ మున్సిపల్‌లోని మణికొండ మల్లన్న స్వామి దేవాలయంలో ఏర్పాటుచేసిన మల్లన్న కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, మాజీ పార్లమెంట్ సభ్యులు, ప్రస్తుత బిజెపి చెవేళ్ల సభ్యులు కొండా విశ్వేశర్‌రెడ్డి, కురుమ సంఘ అధ్యక్షులు ఎగ్గే మల్లేష్, మణికొండ మున్సిపల్ చైర్మన్ నరేందర్ , వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి వచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లన్న దయతో ప్రతి ఒక్కరు సుఖ శాంతులతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, అధ్యక్షులు శ్రీరాములు, మైలార్‌దేవులపల్లి కార్పొరేటర్ తొకల శ్రీనివాస్‌రెడ్డి, అత్తాపూర్ కార్పొరేటర్‌సంగీత, ఆలయ కమిటి చైర్మన్ బి. జైహింద్‌రావు, గండిపేట మండల కురుమ సంఘం అధ్యక్షులు యాద య్య, మణికొండ కురుమ సంఘ అధ్యక్షులు బి. ముత్యాలు, ప్రధాన బి. లక్ష్మణ్, కోశాధికారి సి.బీరప్ప, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్జునరావు, వీరప్ప, మాజీ ఎంపిటీసి, రాఘవరెడ్డి, సంఘ సభ్యులు, బి.శ్రీరాములు, జె.లక్ష్మయ్య, బి. శంకర్, మల్లేష్, బి.బాఉ, బి. కృష్ణ, జె. భిక్షపతి, బి.నవీన్, జె.సిద్దప్ప, బి.సదానందం, సంజీవ్‌రావు, జంగయ్య, ఆంజనేయులు, గణేష్,

# చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరేద్దాం

## చేవెళ్లలో సంబరాలు జరుపుకున్న బీజేపి నాయకులు



చేవెళ్ళ, మేజర్‌న్యూస్(మార్చి 3) ః భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంతో ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి ఘనస్వాగతం పలికి టపాసులు పేల్చి స్వీట్లు తినిపించి శాలువాలతో సన్మానించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. బీజేపీని అధిక మెజార్టీతో గెలిపించి ప్రధాని మోడీకి చేవెళ్ల పార్లమెంట్ సీటును బహుమతిగా ఇవ్వాలని, ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేస్తే సాధ్యమవుతుందన్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు శర్వలింగం, చేవెళ్ల పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు వైభవ్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, అభిషేక్‌రెడ్డి, రమణారెడ్డి, చాకలి శ్రీనివాస్, జైపాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, రవి, జగదీశ్వర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, భార్గవ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలి

## కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 03) : పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పోరేషన్ 7 వ డివిజన్ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. ఆదివారం కార్పోరేషన్ పరిధిలోని 7 వ డివిజన్ పీఎన్‌టీ కాలనీ బస్తీ దవాఖానాలో పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో నదీమ్, రాజు యాదవ్, సహాయక హెల్త్ కేర్ వర్కర్స్ పాల్గొన్నారు.

# బీజేఎంసీ 16 వ వార్డులో పోలియో చుక్కల పంపిణీలో

## పాల్గొన్న కార్పొరేటర్ షాపురం పుష్ప శ్రీనివాస్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 03) : నిండైన జీవితానికి రెండు చుక్కల పోలియో ముందు వేయించాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పోరేషన్ 16 వ వార్డు కార్పొరేటర్ షాపురం పుష్ప శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం పోలియో డే సందర్భంగా ఆమె హైదర్‌షాకోట్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో పాల్గొన్నారు.

# హర హర మహాదేవా... శంభోశంకర



## ఆహ్లాదం...ఆద్మాత్మికం....
## కేసరిగిరి (కీసరగుట్ట) క్షేత్రం


కీసరగుట్ట దర్శనీయ స్థాలాలు



కీసర,మేజర్‌న్యూస్‌ః చక్కటి ఆహ్లాదకర వాతావరణం... చూటు ఎత్తైన కోండలు...పచ్చని చెట్ల పోదలు...పక్షుల కిలకిల రాగాలు...తమ అందాలను ఆవిష్కరిస్తూ మెరిసే దృశ్యాల మధ్య పచ్చని చెట్ల నుంచి వచ్చే పరిశుభ్రమైన గాలిని పీల్చుకుంటూ మరో వైపు దైవస్మరణ చేసుకుంటూ కాసేపు అన్ని మరిచి కాలక్షేపం చేయాలంటే ఎవరికి ఇష్టం ఉండదు. ఈ దృశ్యాలన్ని నగర ప్రాంతానికి అత్యంత చేరువలో ఉన్న సుప్రసిద్ద శైవక్షేత్రమైన కీసరగుట్టలో సందర్శకులను ఇట్టే ఆక్కట్టుకుం టాయి. ప్రతి నిత్యము కాలుష్యపు కోరల్లో సతమత మయ్యే నగర జీవికి ఒకొంత ఆహ్లాదకరమైన వాతావ రణాన్ని అందించే కీసరగుట్ట సందర్శకులను ఒక మదురానుభూతిని మిగులుస్తుంది. జిల్లాలోని నలు మూలల నుండి వచ్చే భక్తులకు, యాత్రికులకు ఇక్క డి చారిత్రాత్మక, సాంస్కృతిక వైభవానికి నిలిచింది.

ఉమ్మడి రంగారెడ్డిలోనే అతి పూరతనమైన శైవక్షేత్రంగా పేరొందిన కీసరగుట్ట దేశంలోని ద్వాదశ జ్యోతిర్లింగాలతో సమానంగా వెలుగొందుతుంది. ఈ క్షేత్రంలో కోలువైన శ్రీరామలింగేశ్వర స్వామి ప్రతియేటా మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులచే ప్రత్యేక పూజలందుకుం టున్నాడు. లక్షలాది మంది భక్తులు, విఐపీలు, రాజకీయ ప్రముఖులు స్వామివారిని దర్శించుకుం టారు. ఆలయం పశ్చిమాభిముఖంగా ఉండటం ఇక్కడి విశేషం. స్వామివారికి కుడి వైపున భవాని అమ్మవారు, ఎడమవైపున శివదుర్గ అమ్మవారు, విఘ్నేశ్వరుడు కోలువయ్యారు.

**కేసరిగిరి (కీసరగుట్ట పురాణం ప్రకారం స్థలకథ)....**

ద్వాపర యుగంలో రావణుని సంహరించడం అనంతరం సీతా సమేతంగా ఆయోద్యా నగరానికి బయలుదేరిన శ్రీ రాముడు బ్రహ్మహత్యా పాపాన్ని పోగోట్టుకునేందుకు మహర్షుల సూచన మేరకు పలు ప్రాంతాల్లో శివలింగ ప్రతిష్ఠ చేయ సంకల్పించాడు. అలా ఈ ప్రాంతం గుండా తన పరిహారంతో వెలుతున్న రాముడు ఇక్కడి ప్రకృతిని చూసి అనందించి శివలింగ ప్రతిష్ఠ చేయదలిచి మహర్షులను కోరాడు. వారు సంతోషించి సుమూర్తము నిర్ణయించారు. కాశీ క్షేత్రమునకు వెళ్లి గొప్ప శివలింగమును తేవాల్సిందిగా హనుమంతున్ని శ్రీరాముడు ఆజ్ఞాపించాడు. కాశీకి వెళ్లిన హనుమండికి ఈశ్వరుడు నూటోక్క శివలింగాల రూపంలో కనిపించాడు. దీంతో హనుమంతుడు అన్ని శివలిం గాలను తీసుకుని ఆకాశమార్గమున బయలుదేరాడు. ఇక్కడ మహర్షులు నిర్ణయించిన ముహుర్తం సమిపిస్తుంది కాని హనుమంతుడు రాలేదు. వెంటనే శ్రీరాముడు ఈశ్వరుడిని ప్రార్ధించగా ప్రత్యక్షమైన శివలింగ రూపమును ధరించి కోలువైన్నాడు. అలా ఆ శివలింగానికి రామలింగ్శేర స్వామి అనే పేరువచ్చింది. అనంతరం శివలింగాలతో వచ్చిన హనుమంతుడు వీటిలో కావాల్సినవి ప్రతిష్ఠించండి స్వామి మిగిలినవి కాశీలో ఉంచి రాగలను అని అన్నాడు. శ్రీరాముడు జరిగిన కథని హనుమంతుడికి వివరిస్తాడు. తాను చేసిన పని శ్రీరాముడికి ఉపయోగపడక పోవడంతో ఆగ్రహించిన హనుమంతుడు 101 లింగాలను విసిరివేయగా పరిసర ప్రాంతాలలో చెల్లాచెదురుగా పడినాయని విశ్వసిస్తారు. అప్పుడు హనుమంతుని పేరుమీద కేసరిగిరిగా ప్రసిద్ది చెందుతుందని శ్రీరాముడు వరమిచ్చాడు. శాంతించిన హనుమంతుడు విసిరిన శివలింగాలలో ఒక దానికి శ్రీస్వామి వారి వామభాగంలో ప్రతిష్ఠించాడు. అదే మారుతి కాశివిశ్వేశ్వరాలయం.

**కీసరగుట్టలో సందర్శనీయ స్థలాలు....**

– ప్రధాన ఆలయానికి పక్క సీతమ్మ వారు పూజించి తరించిన సీతమ్మ గృహ
– కాశి నుండి తెచ్చన ఆంజనేయుడు ఆగ్రహానికి గురై తోకతో విసిరేయగా చెల్లాచెదురుగా పడి ఉన్న శివలింగాలు గుట్టపై ఆలయానికి ఎదురుగా దర్శనమిస్తాయి.
– ఆంజనేయ స్వామి తీసుకువచ్చిన నూటొక్క లింగాలలో ఒక్క లింగాన్ని శ్రీరాముడు ఆలయానికి వామభాగాన ప్రతిష్ఠించాడు దానినే శ్రీమారుతి కాశీ విశ్వేశ్వరాలయంగా పిలుస్తున్నారు.
– ఆలయానికి పక్కన అక్కన మాదన్నలు నిర్మించిన ఆలయం, దాని వెనుకాలే ఏకశిలా విజయస్థూపం కనిస్తుంది. దీనిపై మత్య, కూర్మ, వరహ గణపతి, కేసరి ఆంజనేయ విగ్రహాలున్నాయి.
ఆలయానికి వెళ్లే దారిలో పురావస్తు తవ్వకాలల్లో బయటపడిన కట్టడాలు.
– ప్రధాన గుట్ట దిగువ భాగాన ఉన్న మరో గుట్టపై గయుడు వేట కోసం వచ్చి శుక్రాచార్చున్ని కూమార్తే దేవసేనను రక్షించిన మూడుభావులు కనిపిస్తాయి.
– సీతమ్మ గృహకు వెళ్లే దారిలో కుడివైపున విఘ్నేశ్వరుడు, శివలింగం, తెల్లతామర కోలను పక్కన శివలింగం, నంది ఒకేచోట దర్శనమిస్తాయి.
తామరకోలను నుంచి దర్శనం వచ్చే దిగువ భాగంలో శ్రీరామ పాదాలు క న్పిస్తాయి.
– మరోచోట చతురస్రాకారపు చామిడిలో శివలింగం, తామర కోలను మధ్య రాతి స్థంభాలతో కట్టిన చతురస్రాకారపు గర్భాలయంలో శివలింగం కనిపిస్తుంది.







# ఘనంగా ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ





కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 03)ః
కుల్కచర్ల మండల పరిధిలోని చెరువు ముందలి తండాలో ఆదివారం శివానంద గురుస్వామి ఆధ్వర్యంలో చెరువు ముందలి తండా శివ స్వాముల ఆధ్వర్యంలో ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ పూజాలో భాగంగా మొదటిగా గణపతి పూజ, సుబ్రహ్మణ్య పూజ, నవగ్రహాల పూజ అదేవిధంగా శివునికి మహా రుద్రాభి షేకం ఘనంగా నిర్వహించారు. ద్వాదశ జ్యోతిర్లింగాలను 12 జ్యోతిర్లింగాల పడిపూజ నిర్వహించారు.
తదుపరి శివ స్వాములకు శివ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుమార్ గురు స్వామి, శంకర్ గురు స్వామి, వినోద్ గురుస్వామి, సత్యం గురుస్వామి, నరసింహారెడ్డి, చెరువు ముందర తండా శివ స్వాముల బృందం, కుల్కచర్ల, దోమ, గండేడ్ మండల శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజాం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

● కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్ రావు


చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్ రావు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 03) : పోలియో రహిత సమాజాం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని 12 వార్డు కౌన్సిలర్, సంస్కృతి టౌన్‌షిప్ అసోసియేషన్ అధ్యక్షుడు బెజ్జంకి హరిప్రసాద్ రావు అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి సంస్కృతి టౌన్ షిప్‌లోని వార్డు కార్యలయం సమీసంలో ఆదివారం ఏర్పాటు చేసిన పల్స్ పోలీయో కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు పోలీయో చుక్కలు వేశారు. హరిప్రసాద్ రావు మాట్లాడుతూ... పోలియో కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములై ఐదేండ్ల వయస్సులోపు చిన్నారులం దరికి పోలియోచుక్కలు వేయించేలాకృషి చేయాలన్నారు. పోలియో రహిత దేశంగా మార్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 87938 మంది పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు

● 5 ఏళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి ● డిఎంహెచ్ఓ పల్వాన్ కుమార్


చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న డిఎంహెచ్ఓ పల్వాన్ కుమార్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి03)ః జిల్లా వ్యాప్తంగా 87938 మంది పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగిందని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి పల్వాన్ కుమార్ తెలిపారు.ఆదివారం ఆయన పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని రామయ్యగూడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమంను ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా 545 పోలియో బూత్‌ల ద్వారా 87938 మంది ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు 93% శాతం పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు.మరో రెండు రోజుల పాటు ఆరోగ్య సిబ్బంది గృహ సందర్శన చేసి పోలియో చుక్కలు వేసుకోకుండా తప్పిన 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేస్తారని ఆయన తెలిపారు.కావున తల్లితండ్రులు చిన్నారులకు తప్పక పోలియో చుక్కలు వేయించి వారి బంగారు భవిష్యత్తుకు మరియు పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని ఆయన కోరారు.

# ఐదేళ్ల లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు


చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న కాంగ్రెస్ మండల ప్రచార కార్యదర్శి ఎస్.సోమశేఖర్

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 3): పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఐదేళ్లలోపు చిన్నారులకు వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా, ఏఎన్‌ఎంలు పోలియో చుక్కలు వేశారు. కొడంగల్ పట్టణంలోని గాంధీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి ఎస్.సోమశేఖర్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రంలో అంగన్‌వాడీ టీచర్‌లు అంజమ్మ, సత్యమ్మ, ఆశా కార్యకర్త ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

# మనం అనుభవించే ప్రతి పదవి బాబాసాహెబ్ బిక్షే...

**కీసరలో వైభవంగా 110వ వారం జ్ఞానమాల, ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు చినింగని బాల్‌రాజ్.**



కీసర 110వ వారం జ్ఞానమాల కార్యక్రమంకు ముఖ్య అతిథిగా హజరైన బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బాల్‌రాజ్.

కీసర,మేజర్‌న్యూస్ః ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలందరూ అనుభవిస్తున్న పదవులు బాబాసాహెబ్ అంబేద్కర్ బిక్షేనని కీసర బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు చినింగని బాల్‌రాజ్ పేర్కొన్నారు. కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్‌ల అద్వర్యంలో 110 వ వారం జ్ఞానమల కార్యక్రమం వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా కీసర గ్రామ బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు చినింగని బాల్ రాజ్ గారు ఉత్సాహభరితంగా జ్ఞానమాల కార్యక్రమంలో పాల్గొని బాబాసాహెబ్‌కు ఘన నివాళులు ఆర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక ప్రాంతీయ పార్టీకి గ్రామశాఖఅధ్యక్షులు అయినందుకు గర్వంగ ఉందని అది కారణం కేవలం రాజ్యాంగం వల్లనే సాధ్యమయ్యిందన్నారు. సమాజంలో సామాజిక సమానత్వం సాధించాల్సిన అవసంర ఏంతైనా ఉందని గుర్తుచేశారు.

ఈ కార్యక్రమంలో కీసర మండల అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు బక్కాని కుమార్, వేణుగోపాల్, కోశాధికారి శ్యామ్ ,సంయుక్త కార్యదర్శులు: కంచెమిది సంతోష్, మొరుగు నవీన్, బత్తుల ఆంజనేయులు, గంగి సుధాకర్, కట్ట శంకరయ్య, దాయర ఐలయ్య, లతోపాటుబిఆర్ఎస్ పార్టీ మీడియా సెల్ అధ్యక్షులు గోరంటి ప్రవీణ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ జనరల్ సెక్రటరీ రాగుల గణేష్, ఉపాధ్యక్షులు సుమన్ బన్నీ, మిట్టపల్లి మహేష్ గౌడ్, యూత్ అధ్యక్షుడు మెట్టు పరమెష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన మహేష్, బి సి సెల్ అధ్యక్షులు మంత్రాల వెంకట్, శివ రాజు, లతో పెద్దలు : కీసర శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు నాయకపు వెంకటేష్ , మాజి ఎంపిటిసి బలిదే రమేష్ గుప్త, మచ్చాని జంగయ్య యాదవ్, స్వచ్ఛంద సేవా యువ నాయకుడు గుర్రం శ్రీధర్ రెడ్డి, కీసర మండల మాజి అధ్యక్షులు మొరుగు రవీందర్, మాజి జనరల్ సెక్రెటరీ దాయర శ్రీనివాస్, చినింగని యాదగిరి, కీసర గుట్ట ట్రస్ట్ బోర్డ్ మెంబర్ శీలం శ్రీనివాస్, రాగుల రమేష్ ముదిరాజు, బంటు శ్రీనివాస్ జర్నలిస్ట్ యూనియన్ మేడ్చల్ నియజక వర్గ ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్ , పండుగ రాజలింగం ముదిరాజు, రామరం రమేష్, ఏండి ఆరిఫ్, పిట్టల రాము, శీలం సురేష్, పుంద్రు రాకేష్, ఎర్ర సాయిలు, తుడుం బాలకృష్ణ, తుడుం భరత్ పూంద్రు పవన్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ

- యువత హిందూ ధర్మాలను కాపాడాలి
- రాజకీయాలు – వేరు ధర్మం వేరు
- గోషామాల్ ఎమ్మెల్యే రాజాసింగ్



పూడూరు మేజర్ న్యూస్ (మార్చి 03)ః రాజకీయాలకు అతీతంగా చత్రపతి శివాజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. మండల పరిధిలోని కంకల్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి రఘు పంతులు స్థలాన్ని కేటాయించగా జడ్పిటిసి మేఘమాల ప్రభాకర్ గుప్తా విగ్రహా దాతలుగా నిలిచారు వారిని ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశం కోసం ధర్మం కోసం పనిచేసిన యుగ పురుషుడు చత్రపతి శివాజీ అని ఆయన కొనియాడారు. 12 ఏళ్ల వయసులోనే తల్లి జీజ బాయ్ పెంపకంలో ఎన్నో యుద్ధ విద్యలు నేర్చుకొని శత్రువులను గడగడలాడించారని అన్నారు. ఔరంగాజేబు చేసిన అన్యాయాలను అక్రమాలను ఎండగట్టేందుకు చత్రపతి శివాజీ ఆనాడు అవతరించారని తెలిపారు. హిందూ ధర్మాలను దేవాలయాలను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన తెలిపారు. 70 ఏళ్లలో లేనిది దేశానికి ఈరోజు నరేంద్ర మోడీ హయాంలో సరిహద్దులు నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచ దేశాలు భారత వైపు చూస్తున్నాయని అన్నారు రాజకీయాలు వేరు ధర్మం వేరు అని అన్నారు. ప్రజలంతా ధర్మం వైపు నిలబడి దేశ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్, స్థానిక సర్పంచ్ సంతోషా వీరన్న ఎంపీపీ మల్లేశం, జడ్పిటిసి మేఘమాల ప్రభాకర్ గుప్తా, డిసిసి ఉపాధ్యక్షులు హైకోర్టు న్యాయవాది కడుమూరు ఆనందం, బిజెపి జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి, సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటయ్య, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం, మండల అధ్యక్షులు అనిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు రవీందర్ నాయకులు వీరేశం, గొల్ల శ్రీనివాస్, వెంకటేశ్వర్ గుప్తా, వెంకటయ్య, రాఘువేందర్, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు



కుల్కచర్లలో పోలియో చుక్కలు వేస్తున్న వైద్యులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 03)ః చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి నిండు జీవితానికి వెలుగు నివ్వాలని ఎంపీపీ సత్య హరిచంద్ర, మండల వైద్యాధికారి వాజుద్దీన్, సిహెచ్ఓ చంద్రప్రకాష్ అన్నారు. ఉమ్మడి కుల్కచర్ల మండల వ్యాప్తంగా పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..5 సంవత్సరాల లోపు పిల్ల లకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చెలిమిళ్ల ఆనందం, హెల్త్ అసిస్టెంట్ వెంకటయ్య , రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్, డాక్టర్ ప్రశాంతి, రూట్ సూపర్వైజర్ యా దమ్మ, హెల్త్ అసిస్టెంట్ అంజునాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నాగని ఆం జనేయులు, ఏఎన్ఎం జంగమ్మ, ఆశ వర్కర్లు లావణ్య, స్థానికులు ఊరడి వెంకట య్య, గోపాల్, భీమయ్య, రాజు, గ్రామ ప్రజలు, చిన్నారులు, పాల్గొన్నారు.



చౌదాపూర్‌లో పోలియో చుక్కలు వేస్తున్న సిహెచ్ఓ చంద్రప్రకాష్.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

## – చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



చిన్నారులకు పోలీయో చుక్కలు వేస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 03) : తమ పిల్లల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పేర్కొన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి పల్లె దవఖానలో ఆదివారం ఏర్పాటు చేసిన పల్స్ పోలీయో కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు పోలీయో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... టీకాలు వేయడం వలన పిల్లను ముందస్తుగా పోలీయో వ్యాది భారీ పడకుండా జాగ్రత్తలు తీసుకున్నవారమవుతామని తెలిపారు. పోలియో రహిత సమాజానికి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వేమన రెడ్డి, వైద్యురాలు శ్రావ్య, పోచారం మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లో చేరికలు

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కాంగ్రెస్‌లో చేరుతున్నవారికి కాండువాలు కప్పి స్వాగతిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి

నందిగామ, మేజర్‌న్యూస్ (మార్చి 03): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవీర్భావ అనంతరం పదేండ్ల కాలంగా సాగిన బిఆర్ఎస్ నియంతపాలనతో విసుగుచెంది ప్రస్తుతం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజాపాలనకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లోకి చేరికలు పెరుగుతున్నట్లు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు అన్నివర్గాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన ఆయన పేర్కొన్నారు. నందిగామ మండలం ఈదులపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ పనారి స్వామి, నాయకులు మల్లేష్, ప్రవీణ్, లక్ష్మయ్య, రామయ్య,బాలకృష్టయ్య, చిన్న బాలయ్య, నర్సింలు, స్వామి, సంజీవ, కృష్ణ, రమేష్, ప్రవీణ్, నర్సింహులు, కృష్ణయ్య, లింగం తదితరులు ఆదివారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగా నర్సింహులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి మామిడి శ్యాంసుందర్‌రెడ్డి, ఎంపిపి ప్రియాంకశివ శంకర్‌గౌడ్‌ల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరినవారికి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్‌పిటిసిలు కాంగ్రెస్ కాండువాలు కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టించి పనిచేసే కార్యకర్తలందరికి కాంగ్రెస్‌లో సముచిత స్థానం దక్కుతుందన్నా రు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడి వలే పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, పార్టీలో చేరినవారు పాల్గొన్నారు.

# పోలియో నిర్మూలన అందరి బాధ్యత

- ఎంపీపీ సునీతఅంద్య నాయక్



మహేశ్వరం, మేజర్ న్యూస్ (మార్చి3): పోలియో నిర్మూలన సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీపీ సునీతఅంద్య నాయక్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయడం ద్వారా పోలియో వ్యాధిని నివారించవచ్చని వారు సూచించారు. ప్రభుత్వాలు ముమ్మరంగా పోలియో వ్యాధి నిర్మూలనకు చర్యలు చేపడుతొందని ప్రతి ఒక్క తల్లి తమ బిడ్డలకు చుట్టుపక్కల పిల్లలకు పోలియో చుక్కలు వేయించే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. పోలియో చుక్కలు కార్యక్రమాన్ని విజయవం తం చేసేందుకు ఆరోగ్య సిబ్బందికి ప్రజాప్రతినిదులు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు.నాయకులు శ్రావణ్,డాక్టర్లు,నర్సులు తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- డిప్యూటీ డిఎంహెచ్‌ఆర్‌వో డాక్టర్ ధరణి కుమార్



పంచాల, మేజర్ న్యూస్ (మార్చి 03) : పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డిప్యూటీ డిఎంహెచ్‌ఆర్‌వో డాక్టర్ ధరణి కుమార్ అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని నోములలో పోలియో కేంద్రాన్ని సందర్శించి, చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలాయో రహిత సమాజమే లక్ష్యంగా పల్స్ పోలియో కార్యక్రమం మొదలైందని చెప్పారు. 5సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి బంగారు జీవితాన్ని ఇవ్వాలని అన్నారు. పిల్లలో వ్యాధి నిరోధక శక్తిని పెంచి పోలియో రహిత సమాజం నిర్మించడం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీనివాస్, డాక్టర్ మాన్విత, ఏఎన్ఎం స్వప్న, అంగన్వాడీ టీచర్ లక్ష్మి, సిబ్బంది కవిత, దిలీప్ తదితరులు ఉన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

● ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎంపిటీసీల ఫోరం అధ్యక్షులు గౌతాపూర్ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (మార్చి 03)‌: అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదేళ్లలోపు పిల్లలందరూ పోలియో చుక్కలు వేయించుకోవాలి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎంపిటీసీల ఫోరం అధ్యక్షులు గౌతాపూర్ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తాండూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు ఉదయం 6 గంటల నుండి పాల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని నివాస ప్రాంతాల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, అంగన్వాడీ కేంద్రాలు, పల్స్ పోలియో బూత్ లు, రైల్వే స్టేషన్, బస్టాండ్ ల వద్ద ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలియో నివారణకై చుక్కల మందు వేయడం కొనసాగిందని పేర్కొన్నారు. పిల్లలు జ్వరం, జలుబు, దగ్గు వంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నా కూడా వారికి చుక్కల మందు వేయించాలని సూచించారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కల మందు వేయించాలని కోరారు. చుక్కలు మూడు రోజులు వెయ్యాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయని అన్వర్యా కారణాలతో ఏసుకొని ఎడల నేడు రేపు ఆశ వర్కర్ అంగన్వాడీ కార్యకర్తల దగ్గర పల్స్ పోలియో మందులు ఉంటాయని వారు ఇంటికి వచ్చి వేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు నియోజకవర్గ మహిళా కన్వీనర్ శకుంతల దేశ్పాండే, గౌతాపూర్ గ్రామ ఆశ వర్కర్ అంగన్వాడి టీచర్ పద్మమ్మ, శాంతమ్మ, అనిత పాల్గొన్నారు.



## నాలుగు ఉద్యోగాలకు ఎంపికైన లక్ష్మగళ్ళ మహిపాల్



నవాబ్‌పేట్, మేజర్‌న్యూస్ (మార్చి 03)‌: మండల పరిధిలోని పులు మామిడి గ్రామానికి చెందిన జంగయ్య అనంతమ్మల మూడవ కుమారు డైన లక్ష్మ గళ్ళ మైపాల్ ఇటీవల ప్రకటించిన గురుకుల ఉద్యోగ ఫలితాల్లో నాలుగు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. పేద కుటుంబంలో జన్మించిన ఇతను తన పాఠశాల విద్యాబాస్యాన్ని స్వగ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్య కోసం హైదరాబాద్ వెళ్లి అక్కడ నిజాం కళాశాలలో గ్రేడియేషన్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. పీజీలో ఉండగానే యుజిసి వారి నిర్వహించే జాతీయ అర్హత పరీక్ష జూనియర్ రీసెర్చ్ ఫైల్ లో (జెఆర్‌ఎఫ్) గా ప్రఖ్యాతిగాంచిన ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో పిహెచ్‌డి అడ్మిషన్ పొంది ప్రస్తుతం తాడేపల్లి కృష్ణ గేయాలు- సమగ్ర అధ్యాయనం అనే అంశం మీద పరిశోధన సాగిస్తున్నారు. ఈ క్రమంలోనే ఒకవైపు అకాడమిక్ విద్యను మరోవైపు పోటీ పరీక్షలకు సన్నదామవుతూ ఉండగా 2018 లోనే పంచాయతీ కార్యదర్శి ఉద్యోగానికి ఎంపిక అయ్యారు. అధ్యాపక వృత్తిపై గల ఆసక్తితో వదిలి తిరిగి ప్రిపరేషన్‌ను కొనసాగిస్తూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వము నిర్వహించిన గురుకుల ఉద్యోగుల పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులతో తమ ప్రతిభను కనబరిచారు. అందులో1. డిగ్రీ లెక్చరర్, 2.జూనియర్ లెక్చరర్ (2వ ర్యాంక్), 3. పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ (2వ ర్యాంక్), 4. ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ ఉద్యోగాలను సాధించారు.

## భార్యపై అనుమానంతో దాడి చేసిన భర్త

● చికిత్స పొందుతూ మృతి ● వివరాలు వెల్లడించిన సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మధుసూదన్ రెడ్డి



పూడూరు మేజర్ న్యూస్ (మార్చి 03)‌: భార్యపై అనుమానం పెంచుకున్న ఓ భర్త పొలం వద్దకు తీసుకువెళ్లి కొట్టడంతో మృతి చెందినట్లు సిఐ శ్రీనివాస్, ఎస్ఐ మధుసూదన్ రెడ్డి వెల్లడించారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని దేవనని గూడెం గ్రామానికి ప్రమిల (28) పరిగిలోని ఓ బట్టల షాప్‌లో పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఆమె భర్త ప్రవీణ్ ప్రవీణ్ డైలీ వేజ్ లేబర్ ,పెయింటర్‌గా పని చేస్తుంటాడు. వీరికి ఇద్దరు పాప బాబు ఉన్నట్లు తెలిపారు. భార్యపై అనుమానం పెంచుకున్న భర్త ఆమెను ఇష్టానురీతిలో కొట్టడంతో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సీఎం సహాయనిధి పేదల పాలిట శ్రీరామరక్ష

● తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



చెక్కును అందజేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 03)‌: వికారాబాద్ నియోజకవర్గం మార్పల్లి మండలం కల్కొడ గ్రామానికి చెందిన బాగన్నకీ ముందస్తు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి కింద తెలంగాణ శాసనసభ సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ రూ. 2.50,000 చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో చామల రఘుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

## పెద్ద ఉమ్మెంతాల్ గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం



పూడూరు మేజర్ న్యూస్ (మార్చి 03)‌: గ్రామా అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరిం చాలని జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మోముల ప్రవీణ్ అన్నారు. మండల పరిధిలోని పెద్ద ఉమ్మెంతాల్ గ్రామంలో 5 లక్షల ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధులతో 125 మీటర్ల సీసీ రోడ్డు పనులు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామంలోని అన్ని వీధులలో దశలవారీగా సిసి రోడ్డు పనులు చేనునట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జేఏసీ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, వెంకటేశ్వర్ గుప్తా, ఏసు, సుభాష్, కిష్టయ్య, ఆల్తాఫ్, వెంకటయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌ల తీరుపై డీజీపీకి ఫిర్యాదు చేస్తా...

● బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు భూమొల్ల కృష్ణయ్య



వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 03)‌: వికారాబాద్ జిల్లాలో దళితుల పట్ల, ఎస్సీ ఎస్టీ కేసుల విషయంలో, జిల్లా పోలీస్ అధికారుల తీరులో మార్పు రావాలని బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు భూమొల్ల కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 2వ తేదీన గౌలికార్ నర్సింగ్ ఫంక్షన్ హాల్‌లో పార్టీ సమావేశం నుండి బయట వరకు నెట్టివేసిన వారిపై వికారాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ నేటికీ 30 రోజులు గడుస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. వారిపై కేసులు నమోదు చేయకుండా వారిని రక్షించడం పట్ల, పోలీస్ అధికారుల తీరుపై పలు అనుమానాలు వస్తున్నాయని విమర్శించారు. జిల్లా పోలీసులు తనకు న్యాయం చేయనందునే తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, కమిషన్ ను ఆశ్రయించడం జరిగింద ని, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ నుండి జిల్లా ఎస్పీకి నోటీసులు వచ్చిన దానిపై స్పందించకుండా, అగ్రవర్ణ దోషులను కాపాడడానికి పోలీసు అధికారులు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. జిల్లా పోలీసుల అధికారుల తీరు ఇలాగే కొనసాగితే జిల్లా పోలీసు అధికారులపై మార్చి 5వ తేదీన, తెలంగాణ రాష్ట్ర డిజిపి రవి గుప్తని, అలాగే 6వ తేదీన జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌ని కలిసి ఫిర్యాదు చేస్తానని, అయినా పోలీస్ అధికారుల తీరులో మార్పు రాకుంటే వచ్చే వారంలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తానని తెలిపారు.

## బైండ్ల సంఘం వికారాబాద్ జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



బైండ్ల సంఘం నూతన కమిటీ

వికారాబాద్ మేజర్ న్యూస్ (మార్చి 03)‌: వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం రైల్వే కమిటీ నిలయంలో జరిగిన రాష్ట్ర బైండ్ల సంఘం ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బైండ్ల సంఘం అధ్యక్షుడు రాంచందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు.సంగారెడ్డి, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల నుండి పలు గ్రామల బైండ్ల కుల సంఘ నాయకులు వికారాబాద్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్న వికారాబాద్ జిల్లా అధ్యక్షునిగా లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి రాములు, ఉపాధ్యక్షుడు బైండ్ల నర్సింలు, సలహాదారులుగా బిచ్చన్న,నస్కల్ టీచర్ కోశాధికారిగా శీను,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బైండ్ల సంఘం ఉపాధ్యక్షుడు రాములు, కంది రామచందర్ ప్రధాన కార్యదర్శి బైండ్ల యాదగిరి, కిష్టయ్య పల్లి ప్రధాన కార్యదర్శి బి.యాదగిరి, కుల్కచర్ల పటాన్ చెరువు కుమార్,అన్నారం శ్రీను,సునీల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భావి తరాల భవిష్యత్తును కాపాడాలి

● పీర్జాదిగూడ నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చి 03)‌: భావి తరాల భవిష్యత్తును రెండు పోలియో చుక్కలు వేసి కాపాడాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని పలు కేంద్రాలలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాలలో మేయర్ పాల్గొని ప్రారంభించారు. ఆదివారం పీర్జాదిగూడ నగర పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు ఆయా డివిజన్లలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్న పిల్లలు పోలియో మహమ్మారి బారిన పడకుండా పోలియో చుక్కలు వేసి వ్యాధిని నివారించవచ్చని ఆయన అన్నారు. పోలియో నియంత్రణకి ప్రతి ఒక్కరు కృషి చేయలన్నారు. ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు విధిగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కార్పొరేటర్లు, కమిషనర్ త్రిలేశ్వరరావు పాల్గొన్నారు.

# ఆపూర్వ ఆత్మీయ సమ్మేళనం

**-25ఏళ్ల తర్వాత చదువుకున్న కళాశాలలో ఆపూర్వ కలయిక -నాడు విద్య నేర్పిన గురువుకు పాదపూజ**

**-మీ పిల్లలకు విలువ నేర్పండి -అధ్యాపకులు శేషాద్రి**






చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 3) ః చేవెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1997-99 బ్యాచ్ (ఓఏఎస్) గ్రూప్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 25సంవత్సరాల తర్వాత చదువుకున్న కళాశాలలో మరోమారు తిరిగి కలుసుకున్నారు. అలనాటి పూర్వవిద్యార్థులు నాడు విద్యార్థులుగా విద్యను అభ్యసించి వారు నేడు ఉన్నత చదువులు చదివి పెరిగి పెద్దయి అమ్మమ్మలుగా, తండ్రులుగా అయిన ఆత్మీయ సమ్మేళనంతో నేడు నాటి విద్యార్థులుగా మారిపోయారు. నాటి మధురజ్ఞాపకాలను నెమరవేసుకుంటూ గత స్మృత్తులను వేధికపై పంచుకున్నారు. సరస్వతి దేవి పూజతో కార్యక్రమం ప్రారంభించారు. సరస్వతి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. నాటి ఇంటర్మీడియట్ 1997-99(ఓఏఎస్) గ్రూప్ అధ్యాపకులు ఎన్.శేషాద్రి-అమృతవాణి దంపతులను ఘనంగా సత్కారించారు. దంపతులు ఇద్దరు పూలమాలలు వేసుకుని స్వీట్లు తినిపించుకున్నారు. అనంతరం విద్యార్థులు శేషాద్రికి పాదపూజ నిర్వహించారు. కాలు కడిగి పాదలపై పూలు వేసి మొక్కి గురుభక్తిని చాటుకున్నారు. శాలువాతో సత్కారించి వెండి బోజన సామాగ్రిని బహుకరించారు.

మీ పిల్లలకు విలువ నేర్పండి....

పిల్లలకు విద్యతో పాటు విలువలు నేర్పించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ ఎన్.శేషాద్రి నాటి పూర్వవిద్యార్థులకు సూచించారు. ఆత్మీయ సమ్మేళనం అనంతరం ఆయన మాట్లాడుతూ.... నాడు మీరు క్రమశిక్షణతో విద్యనభ్యసించారని, ప్రణాళికబద్ధంగా విద్య నేర్చుకున్నారని తెలిపారు. ఉన్నత విద్యను చదివి ఉద్యోగాలు పొందడం, వ్యాపారం, వివిధ రంగాల్లో ప్రావీణ్యం కనబర్చి ఉన్నత శిఖరాలకు ఎదిగిన మీమ్మల్ని చూస్తుంటే ఎంతో గర్వంగా ఉందన్నారు. నాడు ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానం లేదన్నారు. నాటి విద్యార్థిని, విద్యార్థులైన మీరు విలువలు పాటించారని చెప్పారు. నేడు స్మార్ట్‌పోన్లు, సోషల్ మీడియా వచ్చిందని, ప్రస్తుత విద్యార్థులు విలువలు పాటించడం లేదన్నారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లోనే ప్రేమ అనేక ఆకర్శణకు లోనై జీవితాలను పాడుచేసుకుంటున్నారని వెల్లడించారు. ప్రస్తుతం మీరు తల్లిదండ్రులుగా మారారని, మీ పిల్లలతో స్నేహంగా ఉంటూ నైతిక విలువలు నేర్పుతూ ఉన్నతమైన విలువలు పెంపొందింపజేయాలన్నారు. అదేవిధంగా గురువులను ఆత్మీయ సమ్మేళనంలో జ్ఞాపికలతో సన్మానించడం చూశాను అని, ఈ విధంగా పాదపూజ చేసి గురుభక్తిని చాటుకున్న పూర్వ విద్యార్థులను నా 32సంవత్సరాల అధ్యాపక వృత్తిలో ఎన్నాడు చూడలేదన్నారు. ఇది నా జీవితంలో అత్యంత మధురజ్ఞాపికం అని తెలిపారు. ఈకార్యక్రమంలో పూర్వవిద్యార్థులు నారాయణి, జె.శ్రీదేవి, డి.మంజుల, మానీల, అలవేలు, సరస్వతి, సంతోష, విజయ, సద్గుణ, బి.గోపాల్(రిపోర్టర్), సామ రంగారెడ్డి, బండారి చంద్రశేఖర్‌రెడ్డి, జె.మల్లేష్, భక్తప్ప, శ్రీనివాస్, ప్రసన్నకుమార్, అధ్యాపక బృందం నరేష్, వసంతరావు, మురళి, సుధాకర్ తదితరులు ఉన్నారు.

## ప్రారంభమైన బాబా ఫకృద్దీన్ దర్గా ఉత్సవాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్03):నగర శివారులోని జల్ పల్లిలో గల బాబా ఫకృద్దీన్ దర్గా 739వ ఉర్సు: ఉత్సవాలు ఈ నెల 3న ప్రారంభమై 4వరకు ఉత్సవాలు కొనసాగనున్నాయని దర్గా ముతవల్లి షా ముహమ్మద్ రహీముద్దీన్ షకీల్ షహర్యరి తెలిపారు. :::చారిత్రక నేపథ్యం..::బాబా ఫకృద్దీన్ దర్గాకు చారిత్రక నేపథ్యం ఉంది. భారత దేశంలో ఇస్లాం మత వ్యాప్తికి ముందు బాజా అజ్మీరీ అజ్మీరు రాగా, బాబా షర్ఫొద్దీన్ తోపాటు బాబా ఫకృద్దీన్ కూడా దక్షిణాదిలోని హైదరాబాద్ లోని ఓ అటవీ ప్రాంతంలో మకాం వేశారు. 576 హిజ్రీ శకంలో షాబాన్ మాసంలో ఇరాక్ లో జన్మించారు. హిజ్రీ శకం 631లో భార తదేశం వచ్చారు. అప్పట్లో నిజాం స్టేట్ (దక్కన్)కు చేరుకోని ఇక్కడే నివసిస్తూ హిజ్రీ 697లో స్వర్గస్థులయ్యారు.బాబా ఫకృద్దీన్ ప్రాథమిక విద్య బాగ్దాద్లో జరిగింది. మొదట ఖురాన్ పఠనంతో మొదలైన చదువు తన గురువు షైక్ అయుబ్,షేఖ్ షహబుద్దీన్ సహెర వారి వద్ద విద్యనభ్యసించారు. ఇస్లాం పట్ల చాలా ప్రేమతో ఉండేవారు. బాబా ఫకృద్దీన్ శిష్యులలో ఎక్కువగా ఇతర మతస్థులు ఉండేవారు. ఇతరులతో ఆయన వ్యవహారశైలిచూసి ఇతర మతస్తులు ఆయన పట్ల సంతుష్టులైన అప్పటి ప్రజలు ఆయనను మీటే షా వలి అని కూడా సంబోధించేవారు. ఆయనకు ఎవరైనా శిష్యులు ఏవైనా ఫలాలు, ఆహారం తెచ్చిస్తే తాము కూర్చున్న పరిసరాలలో ఉన్నవారందరినీ భోజనం చేశారా. లేదా అడిగి ఎవరైనా తినని వారుంటే వారికి ఆ ఫలాలు, ఆహారాన్ని ఇచ్చి తాను పస్తులుండేవారు.::సందల్ ఊరేగింపు::ఈ నెల 3వ తేదీ సాయంత్రం జల్ పల్లి మసీదు నుంచి సందల్ ఊరేగింపు బయలుదేరి మామిడిపల్లి. మార్గంలో గల సయ్యదనా ఫకృద్దీన్ బాబా దర్గాకు చేరు కుంటుంది. ప్రత్యేక ప్రార్థనల అనంతరం అన్నదాన కార్య క్రమం ఉంటుందని దర్గా ముతవల్లి షా ముహమ్మద్ రహీముద్దీన్ షకీల్ తెలిపారు. 4న దర్గా ప్రాంగణంలో నాథియ ముషాయిరా ఉంటుందని తెలిపారు. ఈ ఉత్స వాలకు నగరం నుంచే కాకుండా పరిసర ప్రాంతాల నుంచి కులమతాలకతీతంగా ప్రజలు విచ్చేసి ప్రార్థనలు చేస్తారు.

### మాజీ స్పీకర్ బలయోగి సేవలు మరువలేనివి : టీడీపీ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 03) : లోక్‌సభ మాజీ స్పీకర్, దివంగత జీఎంసీ బలయోగి సేవలు మరువలేనివని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మీరా రాజు నాయక్ అన్నారు. ఆదివారం బలయోగి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బలయోగిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రాఘవులు, టీఎన్‌టీయూసీ నాయకులు ఏబీఆర్ మోహన్‌రావు, రత్నాకర్, జగదీష్, ఇతర నాయకులు, పార్టీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 03) : కోకాపేట్ గ్రామంలో క ళ్లెం రాజు నిర్వహించిన కరాటే కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు

## రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి



రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వ్యక్తి (ఫోటో ఫైల్)

కందుకూరు, మేజర్ న్యూస్ (మార్చి 03): డీసీఎం వ్యాన్ బైకును ఢీకొని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ ఎండి మక్బుల్ జానీ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం 8:30 గంటలకు కందుకూరు గ్రామానికి చెందిన కొమ్మ గళ్ళ బిక్షపతి వయసు (46) సంవత్సరాలు తన యొక్క టీఎస్ 08 ఈఎఫ్ 4901 హోండా షైన్ మోటార్ సైకిల్ పై కందుకూరు గ్రామం నుంచి కందుకూరు ఎక్స్ రోడ్డు వైపు వెళుతూ మేకల మండి వద్ద కు చేరుకోగానే మృతుని వాహనానికి ఎదురుగా వచ్చిన టీఎస్ 8 యుఎఫ్ 6928 మినీ టిప్పర్ డ్రైవర్ వాహనాన్ని అతివేగంగా జాగ్రత్తగా నడుపుతూ మృతుని మోటార్ సైకిల్ ని ఢీ కొట్టగా మృతిని యొక్క తలకు తగిన గాయంతో తీవ్ర రక్తస్రావం జరిగి సంఘటన స్థలంలోనే చనిపోయినాడు. మృతుని భార్య లింగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు. టిప్పర్ డ్రైవర్ పోలీస్ స్టేషన్లో లొంగిపోయినట్లు తెలిపారు.

**ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలి : సీఐ మక్బుల్ జానీ**

రోడ్డు ప్రమాదాల భారీ నుంచి ప్రాణాలు కాపాడుకునేందుకు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని రోడ్డుపై వెళ్లిన ప్రతిసారి హెల్మెట్ ధరించాలని సిఐ మక్బుల్ జానీ తెలిపారు. ట్రాఫిక్ నియమాలు పాటించని వాహనదారులపై చర్యలు తీసుకుంటామని వివరించారు.

### తల్లిదండ్రులకు పల్స్ పోలియో పై అవగాహన తప్పనిసరి అన్నారు

### గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్.

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :గాంధీనగర్ డివిజన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని సందర్శించి పసిపిల్లలకు పోలియో చుక్కలు వేశారు గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.వినయ్ కుమార్ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 0 - 5 సంవత్సరాల పసి పిల్లలకు వారి మెరుగైన ఆరోగ్య ఎదుగుదలకు పోలియో చుక్కలు తప్పనిసరి

## నిండు జీవితానికి రెండు చుక్కలు

**- కడ్తాల్ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 03): భావి భారత పౌరులైన చిన్నారులంతా ఆరోగ్యంగా ఉండాలంటే వారి నిండు జీవితానికి రెండు పోలీయో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని కడ్తాల్ జడ్‌పిటిసి, రంగారెడ్డి జిల్లాపరిషత్ గ్రామీణాభివృద్ధిశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. అంగవైకల్య నిర్మూళనకు దోహదం చేసే పల్స్‌పోలీయోను విజయవంతం చేసేలా ప్రజాప్రతినిధులు, విద్యావంతులు, యువజన సంఘాలు అహర్నిషలు కృషిచేయాలని ఆయన కోరారు. కడ్తాల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఆదివారం ఏర్పాటుచేసిన పోలియో చుక్కల కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి జడ్‌పిటిసి దశరథ్‌నాయక్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువు మొదలుకొని 5 సంవత్సరాలలోపు చిన్నారులకు తల్లిదండ్రులు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. పోలియో చుక్కలు వేయించుకోవడం వల్ల అంగవైకల్యాన్ని శాశ్వతంగా దూరం చేయొచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్, వైస్ ఎంపిపి ఆనంద్,బిఆర్ఎస్ నాయకులు జోగు వీరయ్య, లాయక్ అలీ, శ్రీనివాస్ గుప్త, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### వేముల సంజీవ గౌడ్



ఘట్కేసర్ మేజర్ న్యూస్ మార్చి: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అంటే ఒక ఉద్యమమని, ఉగ్రరూపం అని, అలాంటి మహనీయుడు ఆశయ సాధన కోసం గౌడ కులస్థులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉమ్మడి ఘట్కేసర్ మండల టీటీడీపీ అధ్యక్షులు ఘనపూర్ మాజీ సర్పంచి వేముల సంజీవ గౌడ్ అన్నారు.ఘట్కేసర్ లోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చౌరస్తాలో గల పాపన్న గౌడ్ విగ్రహానికి 47 వ వారం పూలమాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వేమన సంజీవ గౌడ్ పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

ఆనాడు ఈత చెట్లను పాపన్నగౌడ్ గీసేవాడని, నవాబులు, జాగీర్దారులు వచ్చి కల్లును ఉచితంగా తీసుకెళ్లేవారన్నారు. కల్లు ఇవ్వకపోతే వారు గీతకార్మికులను చిత్రహింసలకు గురి చేసేవారని, దానిని సహించని సర్దార్ సర్వాయి పాపాన్నగౌడ్, నవాబులు, జాగీర్దార్లపై తిరగబడ్డారని ఆయన గుర్తు చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న నాడు గోల్కొండ ఖిల్లాను సైతం పరిపాలించిన గొప్ప నాయకుడని ఆయన కొనియాడారు. పాపన్న అనారోగ్యంతో ఉండటాన్ని సొమ్ము చేసుకున్న ఆనాటి రాజు ఔరంగజేబు సర్దార్ సర్వాయ పాపన్నను చంపేయడం జరిగిందన్నారు. ఘట్కేసర్ లో పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో బండారి దాస్ గౌడ్ (మాజీ ఎం.పి.పి), బండారి శ్రీను గౌడ్ (మాజీ ఎం.పి.పి), కౌన్సిలర్ బండారి ఆంజనేయులు గౌడ్, రామ దేవి గౌడ్, వేముల బలరాజ్ గౌడ్, వేముల చంద్రకళ, వేముల సుధాకర్, వేముల హేమంత్ కుమార్ గౌడ్, వేముల ప్రవీణ్ గౌడ్, వేముల వినయ్ గౌడ్, వేముల హరి కృష్ణ గౌడ్, వేముల సంపత్ గౌడ్, వేముల సాయి గౌడ్, రవీందర్ గౌడ్, బెంకన శ్రవణ్ గౌడ్, శోవాని ప్రసాద్ గౌడ్, గొడ్డల మహేష్ గౌడ్, పల్లె ప్రదీప్ గౌడ్, బలనగరం సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడలల్లో కూడా రాణించాలి



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (మార్చి 03): యువత క్రికెట్ క్రీడలకు ఆకర్షితులు కావాలని అప్సర్ షరీఫ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువత క్రీడల్లో అన్ని క్రీడా రంగాల్లో రాణించడం అభినందనీయమని అన్నారు. సంగారెడ్డి స్టేడియంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారుసంగారెడ్డి మోమిన్ పెట్ ఆయా గ్రామాల్లోని 9 జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు. మోమిన్ పేట్ సంగా రెడ్డి జట్లు హోరా హోరి పోటీ నిర్వహించారు. ఎమ్మెస్ వారియర్స్ మోమిన్పేట్ జట్టు విన్నర్ గా సంగారెడ్డి గ్రీనిస్టార్ పైన గెలుపొందారు. గెలుపొందిన మోమిన్ పేట్ విన్నర్ కెప్టెన్ జావిద్‌కు క్రికెట్‌కు సహకరించిన క్రికెట్ స్పాన్సర్ అప్సర్ షరీఫ్ చేతుల మీదుగా కప్పు బహుమతి బహుకరించారు. రన్నర్ బహుమతిగా ఖాదర్ చేతుల మీదుగా బహుమతి అందజేశారు. డాక్టర్ నహీం, యునూస్, యూసుఫ్, కాలేద్, మయిబల్లి, బషీర్ బాగ్దాద్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు చుక్కలతో పోలియో రహిత సమాజం

● సర్పంచుల సంఘం మాజీ అద్యక్షులు కె రాజిరెడ్డి



పోలియో చుక్కలు వేస్తున్న దృశ్యం

దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 03): రెండు చుక్కల తొ పోలియో రహిత సమాజం ఏర్పడుతుంది అని దోమ మండల సర్పంచుల సంగం మాజీ అద్యక్షులు కె. రాజిరెడ్డి అన్నారు అధివారం దోమ గ్రామంచాయతీ అవరణలో ఏర్పాటు చేసిన పొలియో చుక్కల పంపిణీ కేంద్రంలో పాల్గోన్నారు. వార్డు సభ్యులు అరిషియమై ను కూతురుకి పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్బంగా 0-5 సమత్సరాల పిల్లల జాబితా సంభందిత ఉద్యోగుల దగ్గర ఉన్న సంఖ్య ప్రకారం కేంద్రాలకు హాజరు కానివారు వుంటే వారి ఇంటికీ వెళ్ళి మరుసటి రోజు చుక్కల పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్నెం సత్యమ్మ, అంగన్వాడీ కార్యకర్త బీమ మ్మ, బుక్ కీపర్ భాగ్య,మైనార్టీ నాయకులూ మైనొద్దిన్ తదితరులు పాల్గోన్నారు.

# పల్స్ పోలియో విజయవంతం

● మొదటి రోజు 94.7 శాతం పూర్తి ● మిగిలిన చిన్నారులకు 4,5,6 తేదీలలో వంద శాతం పూర్తి చేస్తాం ● మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రఘు నాథ స్వామి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మార్చి,03):మేడ్చల్ జిల్లాలో మొదటి రోజు పల్స్ పోలియో కార్యక్రమం దాదాపు పూర్త యిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. రఘు నాథ స్వామి తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదేళ్ల లోపు పిల్లల సంఖ్య మొత్తం 4,87,253 ఉండగా, వారిలో మొదటి రోజు 4,61,428 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఇందులో మొదటి రోజు మొత్తం 1093 బూతులలో,39 ట్రాన్సిట్ పాయింట్లు,39 మొబైల్ బూతులలో 109 రూట్లలో చిన్నారులు 4,61,428 అనగా 94.7 శాతం చిన్నారులకు టీకాలు వేశామని తెలిపారు.మరియు జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో మార్చి 4-5-6 తేదీలలో అలాగే గ్రామీణ ప్రాంతాల్లో మార్చి 4-5 తేదీలలో మిగిలిన పిల్లలకు సిబ్బంది ఇంటికి తిరిగి 100 శాతం పూర్తి చేస్తారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. రఘు నాథ స్వామి పేర్కొన్నారు.



# మల్కాజిగిరి పార్లమెంట్ ఈటెల రాజేందర్ గెలుపు ఖాయం

### బీజేపీ రూరల్ అధ్యక్షుడు విక్రంరెడ్డి



షామిర్ పేట,మేజర్ న్యూస్(మార్చి,03):వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపు ఖాయమని మేడ్చల్ జిల్లా బిజెపి పార్టీ రూరల్ అధ్యక్షుడు విక్రం రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం షామిర్ పేటలోని ఈటల నివాసంలో బిజెపి పార్టీ మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి రూరల్ అధ్యక్షుడు విక్రం రెడ్డి, ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, బీజేపీ శ్రేణులు.. బీజేపీ నాయకుడు ఈటెల రాజేందర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విక్రం రెడ్డి మాట్లాడుతూ... మల్కాజ్గిరి పార్లమెంట్‌లో బిజెపి బలంగా ఉందన్నారు .మరోసా రి బిజెపి పార్టీ కేంద్రంలో నరేంద్ర మోడీ హయాంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అమరం సరస్వతి, హంసా రాణి,రూరల్ ప్రధాన కార్యదర్శి తిరుమల రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి ,రవీందర్ గౌడ్ ,శ్రీధర్ ,నవీన్ ,శ్రీనివాస్,వివిధ మండలాల పదాధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో బాధపడుతున్న పేద మహిళను ఆదుకున్న సన్ రైజ్ ట్రస్ట్



ఘట్ కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 03):ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు ఆపద లో ఉన్న పేదలను ఆదుకోవటమే లక్ష్యంగా సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ నిరంత రం కృషి చేస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు వై. సుందర్ రావు తెలిపారు. ఘట్ కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీ నగర్‌లోని ట్రస్ట్ కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా మక్త అనంతరం గ్రామానికి చెందిన టైలర్ డొంకెన రాజు గౌడ్ భార్య కవిత గత కొన్ని రోజులుగా గుండె జబ్బుతో పాటు కిడ్నీ, ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతుంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్స తీసుకునేందుకు బాధపడుతున్నాడంతో ట్రస్ట్ సభ్యుల విజ్ఞప్తి మేరకు మీ ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు. ఆర్థికంగా పేదలై ఆరోగ్య పరంగా ఇబ్బందులు పడుతున్న ప్రతి ఒక్కరిని ట్రస్ట్ ఆదుకుంటున్నట్లు తెలిపారు. ట్రస్ట్ అందించే ఆర్థిక సహాయాన్ని తమ వంతు సహాయంగా ట్రస్టు సభ్యులు ప్రతినెల అందజేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి ఎం శ్రీకాంత్, సభ్యులుబి సోమయ్య, ఎం దేవేందర్, డి ఐలయ్య, జి బంగారు బాబు, ఎం సాంబశివరావు, ఏం మల్లికార్జున రావు, టి కృష్ణ, బి మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ షెడ్డు నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి

ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 02):అక్రమంగా చేపడుతున్న షెడ్డు నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ కార్యదర్శికి మాజీ వార్డు సభ్యులు మంద స్వామిదాసు, నాయకులు పులికంటి శేఖర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. చౌదరిగూడ పరిధిలోని సర్వేనెంబర్ 771/ఉ1, 772 లోని 600 గజాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా షెడ్డు నిర్మాణం చేపడుతున్నారని, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ చేపడుతున్న నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

# టిఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి పదవికి ప్రవీణ్ కుమార్ గౌడ్ రాజీనామా

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 03):

టిఆర్ఎస్ పార్టీలో ప్రాధాన్యత లేకపోవడంతో ఆదివారం తాండూరు మండల ప్రచార కార్యదర్శి వై ప్రవీణ్ కుమార్ గౌడ్ టిఆర్ఎస్ పార్టీకి సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు వికారాబాద్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ శాసనసభ్యులు మెతుకు ఆనంద్ తన రాజీనామా పత్రాన్ని పోస్టు ద్వారా పంపించినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



# పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం





యాచారం మేజర్ న్యూస్ ( మార్చి 03): యాచారం మండలంలో అన్ని గ్రామాలలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివారం అనంతరం డాక్టర్ రాజలక్ష్మి మాట్లాడుతూ... ఐదు సంవత్సరాలలో పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఒకవేళ ఆదివారం ఎవరైనా వ్యాక్సిన్ వేయించకపోతే సోమ. మంగళ వారాల్లో అంగన్వాడీ సెంటర్ మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో సెంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. యాచారం మండలం చుట్టూ వలస కూలీలకు. కోళ్ల వారం. ఇతర తర లు పరలో ఉన్న

నిండు జీవితానికి రెండు చుక్కలు : డాక్టర్ రాజలక్ష్మి



బీహార్ .మహారాష్ట్ర వలస వచ్చిన పిల్లలకు వైద్యులు వారి దగ్గరికి వెళ్లి పోలియో చుక్కలు వేయించారు. పోలియో అనేది అత్యంత అంటువ్యాధి. వైరల్ ఇన్ఫెక్షన్. ఇది పక్షవాతం శ్వాస సమస్యను కలిగిస్తుందని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించారు. అందుకని తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ప్రచారం నిర్వహించారు.

తక్కలపల్లి. కొత్తపెల్లి. చింతపట్ల. కురుమిద్ద. చౌదర్పల్లి . చింతు ల్ల. యాచారం గ్రామాలలో వైద్యులు స్వయంగా వెళ్లి పోలుచుక్కల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు. ఆశా వర్కర్లు. స్టాప్ నర్సులు. అంగన్వాడి టీచర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## షెడ్యూల్ క్యాస్ట్ ప్రొటెక్షన్ సొసైటీ స్మశాన వాటిక సమస్యలపై వినతి





బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 03): బాలాపూర్ గ్రామంలోని షెడ్యూల్ క్యాస్ట్ రైట్స్ ప్రొడక్షన్స్ సొసైటీ మాలల స్మశాన వాటిక సమస్యలపై స్థానిక కార్పొరేటర్లకు నిన్న, నేడు మేయర్, డిప్యూటీ మేయర్లతోపాటు కమిషనర్ కు వినేత్పత్రాన్ని అందజేస్తామన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలో షెడ్యూల్డ్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ ప్రధాన కార్యదర్శి గుండె రాఘవేంద్ర బాబు ఆధ్వర్యంలో మాలల స్మశాన వాటిక సమస్యలపై బస్తీలోని వివిధ సమస్యలపై బాలాపూర్ గ్రామంలోని నేడు మేయర్ చిగురింత పారిజాత, డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, కమిషనర్ లకు, నిన్న మాజీ వైస్ చైర్మన్ నరసింహారెడ్డికి 16వ డివిజన్ కార్పొరేటర్ ఎర్ర మహేశ్వరి జైహింద్ కి 17వ వార్డు కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డికి వినతి పత్రాలు ఇచ్చి సమస్యలు త్వరగా పరిష్కరించాలని గుండె రాఘవేంద్ర బాబు తో పాటు పలువురు నాయకులు కోరారు. అనంతరం ఆయన, వారు మాట్లాడుతూ... మేయర్,డిప్యూటీ మేయర్, కమీషనర్ కు కూడా సోమవారం నాడు వినతి పత్రాలు అందజేస్తామని తెలిపారు.అతి త్వరలో మా సమస్యలను పరిష్కరించాలని మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాక్షా దయానంద్, కొప్పుల వినయ్ కుమార్, డాక్టర్ సుదర్శన్, మర్రి చంద్రశేఖర్, ఎం సి శేఖర్, నాలిక శివకుమార్, మర్రి సాయికుమార్, నారాయణదార్చ, రామచంద్ర, పవన్ కుమార్, బస్తీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంటు బోర్డుకు అండగా నిలిచిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

### కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ జివి.వెన్నెల గద్దర్



హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2014 నుంచి పెండింగ్ లో ఉన్న కంటోన్మెంట్ బోర్డు టీపీటీ ( ట్రాన్స్ఫర్ ఆఫ్ ప్రాపర్టీ టాక్స్) నిధులు రూ. 48.50 లక్షలు, ఇటీవల రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డి విడుదల చేయడం హర్షనీయమని కంటోన్మెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ డాక్టర్ జివి.వెన్నెల గద్దర్ అన్నారు. ఈ మేరకు ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ తన విజ్ఞప్తి మేరకు సీఎం ఎ.రేవంత్ రెడ్డి పెండింగ్ లో ఉన్న రూ.48 కోట్ల 50 లక్షలు విడుదల చేయడం జరిగిందని గుర్తు చేశారు. దీనికి కంటోన్మెంట్ బోర్డు తరవున ఆమె సీఎం ఎ.రేవంత్ రెడ్డికి కృాఎతజ్ఞతలు తెలిపారు.కంటోన్మెంట్ బోర్డు టీపీటీ నిధులను గత బీఆర్ఎస్ ప్రభుత్వ జమలోకి వేసుకుని, 10 ఏళ్లుగా పెండింగ్ లో ఉంచడం జరిగిందన్నారు. ఈ విషయంలో ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తమ విన్నపం మేరకు వెంటనే స్పందించడం జరిగిందన్నారు. విడుదల చేసిన నిధుల ద్వారా కంటోన్మెంట్ బోర్డు ఉద్యోగులకు జీతాలు చెల్లించేందుకు అవకాశం కలిగిందని అన్నారు. ఎస్ఎన్ డీపీ కింద గత బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని మున్సిపాలిటీల నాలాలను తీసుకొచ్చి కంటోన్మెంట్ బోర్డులో వదిలేయడం జరిగిందని, దీంతో కంటోన్మెంట్ సివరేజ్ డంపుగా మిగిలిపోయిందని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం గత 10 ఏళ్లు నుంచి సర్వీస్ టాక్స్ రూ.800 కోట్లు , రూ. 350 కోట్ల నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని, వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏదైతే ప్రజల కోసం విడుదల చేసిన 33 ఎకరాల భూమిని ఎలాంటి విలువ కట్టకుండా ప్రజలకు ఉచితంగా ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. వేసవికాలం నేపథ్యంలో ప్రజలు తీవ్ర నీటి ఎద్దడితో అల్లాడుతున్నారని అన్నారు. ఈ సమస్యను తీర్చాలని గత మూడు సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని వేడుకున్న ఉపయోగం లేకుండా పోయిందని ఆవేదన చెందారు. వీరి దాహార్తిని తీర్చేందుకు అవసరమైన 2 ఎం జి డి ల నీటిని సమకూర్చాలంటూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని అన్నారు. ఈ సమస్యను కూడా ముఖ్యమంత్రి త్వరలో తీర్చేందుకు అవకాశం ఉన్నట్లుగా తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మర్రి అమరేందర్ రెడ్డి, జయప్రకాష్, కానుగంటి రవి, గోపాల్, రాజన్న, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మన పిల్లల నిండైన జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయిద్దాం పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు.వివేకానంద డివిజన్ పరిధిలోని రిక్షా పుల్లర్స్ కాలనీ ప్రభుత్వ పాఠశాల,వెంకటేశ్వర నగర్ బ్లాక్ 33 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, వెంకటేశ్వర నగర్ బస్తి దవాఖాన,మాధవరం నగర్ కాలనీ నాగార్జున హై స్కూల్ లో,కమల ప్రసన్న నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ ,సుమిత్ర నగర్ కనక దుర్గమ్మ అమ్మ వారి టెంపుల్ దగ్గర పోలియో మహమ్మారి నుంచి పిల్లలను కాపాడేందుకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి పోలియో కేంద్రాలలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తో కలిసి సందర్శించి 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ,గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు ,వైద్య అధికారులు,వైద్య సిబ్బంది, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మహిళా నాయకురాలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో నిర్మూల నకు సహకరించడం అందరి బాధ్యత ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

అల్వాల్ మేజర్ న్యూస్ అల్వాల్: పల్స్ పోలియో మహమ్మారిని సమూలం గా నియంత్రించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృాఎషి తో పాటు, ప్రజలు తమ వంతు సహకారం అందిం చాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన, అల్వాల్ ప్రాథ మిక ప్రభుత్వ ఆసుప త్రిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన, స్థానిక కార్పొరే టర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఐదేళ్ల లోపు ఉన్న చిన్నారులకు పోలి యో డ్రాప్స్ వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మీ పిల్లల నిండైన జీవితానికి రెండు పోలియో చుక్కల మందు వేయించాలని సూచించా రు. ఐదు సంవత్సరముల లోపు ఉన్న పిల్లలకు తప్పకుండా వేయించా లన్నారు. పోలియో రహి త సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ప్రభుత్వానికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ ప్రసన్న కుమా రి, డాక్టర్ సంగీత, సారిక, శ్వేత,రేణుక, శేషు,పద్మ, డి పి హెచ్ అరుణ,స్థానిక నాయకులు డోలి రమేష్, మల్లేష్ గౌడ్, ఢిల్లీ పరమే ష్, కన్న గౌడు,వివిన్ రా జు,



సరితా, రమేష్ తది తరులు పాల్గొన్నారు.